
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 334, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 09 - మార్చి - 2026, వెల రూ.5/-








## మహిళా సాధికారతే లక్ష్యం

మహిళా దినోత్సవం వేళ సీఎం చంద్రబాబు సందేశం

- తెలుగింటి ఆడపడుచులకు సీఎం చంద్రబాబు శు భాకాంక్షలు
- మహిళా సాధికారతే లక్ష్యంగా తల్లికి వందనం, ఉచిత బస్సు, దీపం-2 పథకాల అమలు
- మెగా డీఎస్సీ ద్వారా 7955 మంది, పోలీసు శాఖలో 993 మంది మహిళలకు ఉద్యోగాలు
- 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే సర్కార్ లక్ష్యం
- మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఉచితంగా సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ పంపిణీ

# త్వరలోనే తెలంగాణలో ఉచిత స్కూటీలు

## విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ

- 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులు
- నగరంలోని డీజిల్ బస్సులు జిల్లాలకు తరలింపు
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై జీరో ట్యాక్స్ విధానం
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థినులకు తీపి కబురు అందించారు. చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను మిగతా.. 2లో

## ఆ 160 మంది బాలికల మృతికి ఇరాన్ ఆయుధాలే కారణం

ఇరాన్ పాఠశాలపై జరిగిన దాడిని ఖండించిన అమెరికా అధ్యక్షుడు

ప్రమాదానికి ఇరాన్ నాణ్యత లేని ఆయుధాలే కారణమని విశ్లేషణ

యుద్ధంలో సంపూర్ణ విజయం సాధిస్తున్నామని ట్రంప్ ప్రకటన

ఇరాన్ క్షిపణి వ్యవస్థ, నౌకాదళం ధ్వంసమైనట్లు వెల్లడి

చర్చలకు సిద్ధమే కానీ ఇరాన్ వైఖరి మారాలన్న అమెరికా ఎన్వాయ్



ఢిల్లీ: ఇరాన్‌లోని ఓ ప్రాథమిక పాఠశాలపై జరిగిన ఘోర బాంబు దాడిలో 160 మంది మరణించిన ఘటనపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే, ఈ దాడితో అమెరికాకు ఎలాంటి సంబంధం లేదని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. ఆయన ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మయామికి మిగతా.. 2లో

## తమిళనాడులో పొత్తుల రాజకీయం.. విజయ్ పార్టీకి ఎన్డీయే ఆహ్వానం




ఎన్డీయే కూటమిలోకి విజయ్ పార్టీ రావాలని బీజేపీ పిలుపు

డీఎంకే వ్యతిరేక ఓట్లు చీలకుండా కలిసి రావాలని సూచన

స్టాలిన్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్న బీజేపీ

## గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర దాడులు... కువైట్, సౌదీలలో ఉద్రిక్తత



కువైట్ ఎయిర్‌పోర్ట్ ఇంధన ట్యాంకులే లక్ష్యంగా ఇరాన్ డ్రోన్ దాడులు

సౌదీలోని రియాద్, ఎయిర్ బేస్‌లపైకి దూసుకొచ్చిన క్షిపణులు

యుద్ధం మొదలైనప్పటి నుంచి 1300కు పైగా డ్రోన్లను ప్రయోగించిన ఇరాన్

## బెంగాల్ యువతకు దీదీ బంపర్ ఆఫర్ 10వ తరగతి పాస్ అయితే చాలు.. నెలకు రూ.1,500 భృతి!



పశ్చిమ బెంగాల్‌లో 'యువశక్తి' పథకాన్ని ప్రకటించిన మమతా బెనర్జీ

2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా టీఎంసీ వ్యూహం



## ఆకాశంలో సగం కాదు... నింగీ నేలా మీరే

మహిళలకు నారా లోకేశ్ శుభాకాంక్షలు

- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్
- ఎన్టీఆర్ ఆస్తిహక్కు కల్పిస్తే చంద్రబాబు పొదుపు సంఘాలు తెచ్చారని వెల్లడి
- పిల్లల్లో నైతిక విలువలు పెంచేలా చాగంటి కోటేశ్వరరావు నియామకం
- ఆడపిల్లలా ఏడవొద్దు.. గాజులు తొడుక్కోలేదు వంటి మాటలు మాట్లాడటం తప్పే
- సినిమాల్లో మహిళలను కించపరిచేలా ఉంటే ఊరుకోనని హెచ్చరిక

## ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది...

తండ్రి, అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే




### కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: ఇప్పటికీ మహిళలు వివక్ష ఎదుర్కొంటూనే ఉన్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది...భర్త, తండ్రి, అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే అని అన్నారు. మగవాళ్ల ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనడం దారుణమన్నారు.వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలి అని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది తండ్రి అన్న అంతా మహిళలను తక్కువ చేసేవారే కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు 'మహిళ దినోత్సవం రోజే కాదు.. ప్రతి రోజు మహిళలను గౌరవించేలా పరిస్థితులు మారాలి. ప్రొ.జయశంకర్, మాజీ సీఎం కేసీఆర్ లాంటి వాళ్లు ఈ నేలపై నడిచారంటే అందుకు వాళ్ల తల్లులే కారణం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.



## చిరంజీవి తదితరులకు అభినందనలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

- ఎన్టీఆర్ జాతీయ సినీ పురస్కారానికి మెగాస్టార్ చిరంజీవి ఎంపిక
- పైడి జయరాజ్ అవార్డుకు ఎంపికైన లోకనాయకుడు కమల్ హాసన్
- అక్కినేని నాగేశ్వరరావు ఫిల్మ్ అవార్డుకు నటి జయసుధ ఎంపిక
- దర్శకుడు సింగీతం, నిర్మాత అశ్వినీదత్‌లకు దక్కిన పురస్కారాలు

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

తెలంగాణ శాసన మండలి నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

అసెంబ్లీ ప్రాంగణంలోని పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో ఇకపై మండలి సమావేశాలు

రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం

ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే నిర్వహణ



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మిగతా.. 2లో

## తెలంగాణలో రైతుబంధు పథకం రద్దు

# అదొక చెత్త పథకం?

## కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తన సొంత ఊరిలో రైతుబంధు వద్దని తనకు వినతి పత్రాలు

బీఆర్ఎస్ ప్రభుత్వంపెట్టిన రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు?

రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్న నేపథ్యం

చెన్నూరి అన్వేషి ఎగ్జిక్యూటివ్ ఎడిటర్






తెలంగాణలో రాజకీయాలు చాలా రసవత్తరంగా మారుతున్నాయి. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేయడం, పేర్లు మార్చడం వంటి చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రాబోయే ప్రభుత్వం కూడా అలాగే చేస్తుండటం పరిపాటిగా మారింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బంధు పథకాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయనున్నట్టు ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ రైతు బంధు పథకంతో రైతులను సోమరిపోతులను, తాగుబోతులను చేశాడని పేర్కొన్నారు. ఏడాదికి రూ.20వేల కోట్లు రైతు బంధు పై ప్రభుత్వం ఖర్చు చేయలేదని ఇది దిక్కు మాలిన పథకం అని, త్వరలోనే రద్దు చేస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. రైతు బంధు రద్దు పై కోదండరాం, మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుతో నూతన కమిటీ నియమించనున్నట్టు తెలిపారు. తన సొంత ఊరిలో రైతుబంధు వద్దు అని తనకు వినతి పత్రాలు అందజేశారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతు బంధు పథకానికి బదులుగా పంటకు బోనస్ ఇచ్చే విధంగా కొత్త పథకాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. యూరియా కొరత పై స్పందిస్తూ అలాంటిది ఏమి లేదని అవన్నీ బీఆర్ఎస్ డ్రామాలు అని కొట్టి పారేశారు. మరోవైపు శాసన మండలిలో మాత్రం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పేద ప్రజలందరికీ రైతుబంధు ఇవ్వాలని మాట్లాడుతున్న వీడియో వైరల్ గా మారుతోంది.

# రాష్ట్రపతి పదవికి అత్యున్నత గౌరవం దక్కాలి...

ద్రౌపది ముర్ము ఆవేదన ఆందోళన కలిగించింది

భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి

రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలి

రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




అమరావతి: భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, మిగతా.. 2లో

# మహిళాభివృద్ధి కోసం 'స్వయం' బ్రాండ్... నేనే అంబాసిడర్‌గా ఉంటా



అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను, ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముగ్గురం కలిసి మహిళల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళ అని,సృష్టికి మూలం మహిళ అని, ప్రేమ, త్యాగం, కష్టానికి వారు ప్రతిరూపమని కొనియాడారు. తెలుగింటి ఆడబిడ్డలకు, దేశంలోని మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సీఎంగానే కాకుండా ఒక అన్నగా, తండ్రిగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఉన్నత స్థానాలకు తీసుకురావడానికి తన సర్వశక్తులూ ఒడ్డుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, దానివల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ఆలోచన అని పునరుద్ఘాటించారు. మహిళలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు. "మా ఆడబిడ్డలు తయారుచేసే వస్తువులకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించాం. ఈ బ్రాండ్‌కు నేనే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. నాణ్యత, ప్యాకేజింగ్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 84 లక్షల మందికి పైగా డ్వాక్రా సభ్యులున్నారు. వారందరినీ ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే మా సంకల్పం" అని వివరించారు. ఇప్పటికే లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారని, రాబోయే ఏడాదిలో మరో 5 లక్షల మందిని చేర్చి మొత్తం 6 లక్షల మందితో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు తయారు చేసే వస్తువులను వారే వినియోగించుకుంటే దాదాపు మూడున్నర కోట్ల మంది వినియోగదారులు ఏర్పడతారని, ఇది మార్కెటింగ్‌కు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు మహిళా ప్రముఖులను ప్రశంసించారు. దేశానికి రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. వచ్చిన ఆదాయాన్ని సమర్థంగా వినియోగించి కుటుంబాన్ని నడిపే మహిళలే నిజమైన ఆర్థిక మంత్రులని చంద్రబాబు అభివర్ణించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా ప్రధాన న్యాయమూర్తిగా ఒక మహిళ రాబోతున్నారని తెలపడం సంతోషంగా ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుంటూ, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి చట్టం చేసిన ఘనత ఆయనదేనని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది, మహిళల కోసం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది కూడా ఎన్టీఆరే అని గుర్తుచేశారు.

తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాలు, కళాశాలల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించానని, ఆ నిర్ణయం వల్లే నేడు ఐటీ వంటి రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లోకి రావడానికి మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళల భద్రత విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడదని చంద్రబాబు తేల్చిచెప్పారు. "ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది. అలాంటి దుర్మార్గులను కఠినంగా హెచ్చరిస్తున్నా. మీ భద్రతకు చంద్రన్న ఉన్నంతవరకు భయపడాల్సిన అవసరం లేదు," అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర హోంమంత్రిగా కూడా ఒక మహిళే (అనిత) ఉన్నారని, ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే స్పందిస్తారని గుర్తుచేశారు. ఇదే సమయంలో, రాష్ట్రంలో జనాభా తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు 'ఒక బిడ్డ ముద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు వద్దు' అన్నాను. కానీ ఇప్పుడు 'ఒక బిడ్డ వద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు ముద్దు' అని చెబుతున్నాను. రాష్ట్రంలో జననాల రేటు 1.5కి పడిపోయింది. ఇది ప్రమాదకరం. అందుకే పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు అవసరమైతే మూడు పడకగదుల ఇల్లు, అదనపు రేషన్ వంటి ప్రోత్సాహకాలు అందిస్తాం" అని నూతన విధానాన్ని ప్రకటించారు.

# ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై వివక్ష జరుగుతుంది...

పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం అని కవిత అన్నారు.'ఏ ఇంట్లో పుట్టినా సరే మహిళలపై వివక్ష జరుగుతుంది.భర్త, తండ్రి, అన్న అందరూ మహిళలను తక్కువ చేసేవారే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలపై క్రైమ్ రేటు 22 శాతం పెరిగింది. ఆడవాళ్ల భద్రత మీ బాధ్యత. అది మీరు వేసే భిక్ష కాదని గుర్తు పెట్టుకోవాలి'అని కవిత డిమాండ్ చేశారు. బంజారా హిల్స్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి కవిత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గివ్ హర్ స్పేస్ అనే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ కవిత మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమే లేదు

ముఖ్యమంత్రి 'స్టాండ్ విత్ హర్'అనే ప్రోగ్రామ్‌తో మహిళలను అవమానించారు. మగవాళ్లు ఉంటేనే మహిళలు ముందుకు వెళ్తారనేలా కార్యక్రమం చేయటాన్ని ఖండిస్తున్నాం.'స్టాండ్ విత్ హర్'కాదు.'గివ్ హర్ స్పేస్'జాగృతి నినాదం అని కవిత అన్నారు.ఆడవాళ్లు ఎక్సర్ సైజ్, ఎడ్యుకేషన్, ఎంప్లాయి మెంట్ అనే మూడు "జు" లను ఫాలో అవ్వాలి అని సూచించారు. 'మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు.సామాజిక తెలంగాణ సాధనలో మహిళలే కీలకం. వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధనతో జాగృతి చరిత్ర సృష్టించింది' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

ఆధిపత్యం అనేది ఏ రూపంలో ఉన్నా సహించవద్దు

'మహిళ దినోత్సవం రోజు మాత్రమే మహిళలను గుర్తిస్తూ ఆర్టికల్స్, స్టోరీస్, గొప్పగా మాట్లాడటం చేస్తుంటారు. ప్రొగ్రెసివ్ గా ఉండే మగవాళ్లు మహిళ దినోత్సవ శుభాకాంక్షలు చెబుతారు. కానీ ప్రధాన స్రవంతిలో ఉన్న మీడియా, న్యూస్ పేపర్లు, రాజకీయ పార్టీలకు చెబుతున్నా. అదే విధంగా పురుషులు కూడా గుర్తు పెట్టుకోవాల్సింది...ప్రతి రోజు మహిళల దినోత్సవమే. ప్రతిరోజు మహిళల దినోత్సవంలా ఉండేలా పరిస్థితులు మారాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు.'ఇళ్లు, స్కూల్, హాస్పిటల్ ఏదీ నడవాలన్న మహిళలు ఉండాల్సిందే. కొత్తతరం వచ్చి సమాజ సేవ చేయాలంటే మహిళలే కారణం. ఆధిపత్యం అనేది ఏ రూపంలో ఉన్న సరే మహిళలు సహించవద్దు.సామాజిక, పురుషాధిక్యతను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే ఉండొద్దు. వంటింటికి మహారాణి మహిళలే అంటారు. కానీ వంటింటి పాత్రలపై కూడా పురుషుల పేర్లే ఉంటాయి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

పొలిటికల్ పార్టీలు మహిళలకు అవకాశం ఇవ్వడం లేదు

'నిజమైన హక్కులు, సమానత్వం, స్వాతంత్రం, స్వేచ్ఛ మహిళకు ఇంకా రాలేదు. బిడ్డను మోసేది మనం. కానీ ఆ బిడ్డలకు పేరు పెట్టే స్వాతంత్రం కూడా మనకు లేదు. సచివాలయంలో, అంగన్ వాడీ లో మహిళ ఉద్యోగులున్నారు. డాక్టర్లు, లాయర్లు, వ్యాపార వేత్తలు, విద్యార్థి, యువజన సంఘాల్లోనూ మహిళలు ఉన్నారు.సమాజానికి సేవ చేస్తామనే మహిళలు చాలా మంది ఉన్నారు. కానీ పొలిటికల్ పార్టీలు వారికి అవకాశం ఇవ్వటం లేదు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. 'జాగృతిలో మాత్రం మహిళలకు చాలా పెద్ద ఎత్తున అవకాశాలు ఇవ్వబోతున్నాం. ఆడబిడ్డలు ఇంకా అవగాహన పెంచుకునేందుకు లీడర్ ప్రొగ్రామ్ ద్వారా శిక్షణ ఇస్తాం.మనకు 33 శాతం కాదు 50 శాతం వాటా ఉండాలి. ఐతే ముందుగా 33 శాతం అయిన సరే ఒక అడుగు ముందుకు పడాలని అంగీకరించాం'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడించారు.

మహిళలమంతా ఒక్కటే కులం

'మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధించటంలో దేశ చరిత్రలోనే జాగృతి పేరు సువర్ణాధ్యాయంగా నిలుస్తుంది.జాగృతి అక్కాచెల్లెలు ఢిల్లీలో కూర్చొని ధర్నా చేయటం కారణంగానే మహిళ బిల్లు వచ్చింది. అయితే పోస్ట్ డేటేడ్ అన్నట్లుగా జనగణన కావాలంట. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికైనా మహిళ బిల్లు అమల్లోకి రావాలి'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.'అగ్రకులాల, రిజర్వేషన్లు ఉన్న కులాల మహిళలే కాదు. అన్ని కులాల్లోని మహిళలు రాజకీయాల్లోకి రావాలి. పెద్ద ఇల్లు, చిన్న ఇల్లు, పెద్ద కులం, చిన్న కులం కాదు. మహిళలమంతా ఒక్కటే కులం. ఏ ఇంట్లో పుట్టినా సరే మహిళలపై వివక్షే. మాట్లాడితే నీవు తెలివి లేని దానివి అని అంటారు. భర్త, తండ్రి, అన్న అందరూ కూడా మనల్ని అలాగే అంటారు. బయటకు వెళితే కూడా చిన్న వాడైనా తమ్ముడి వెంట పంపిస్తారు'అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

# త్వరలోనే తెలంగాణలో ఉచిత స్కూటీలు




చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను తీర్చడంతో పాటు, వారిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తరపున ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం.. మహిళా సాధికారతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు... త్వరలోనే ఈ ఉచిత స్కూటీల పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు, గృహలక్ష్మి పథకం ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు. ఇప్పుడు విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇవ్వడం ద్వారా వారి విద్యకు, స్వావలంబనకూ మరింత తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు కాలుష్య విముక్తి

నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు మరో భారీ నిర్ణయాన్ని సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంలో కాలుష్యమే పెద్ద అడ్డంకిగా మారిందని, ఇది నాన్ లివింగ్ సిటీగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. డిసెంబర్ 9వ తేదీలోపు నగరంలో డీజిల్ బస్సులు కనిపించవని, ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులన్నింటినీ జిల్లాలకు తరలిస్తామని తెలిపారు. నగర ప్రజల కోసం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామన్నారు. అంతేకాకుండా, నగరంలో తిరిగే పెట్రోల్, డీజిల్ ఆటోలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తామని చెప్పారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తే 'జీరో ట్యాక్స్' విధిస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను వెలుపలికి తరలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

మహిళా జర్నలిస్టులకు సత్కారం

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా నిలుస్తోందని, ఆ వారధికి సారథులుగా ఉన్న మహిళా జర్నలిస్టులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ మహిళా జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు డిజిటల్ కరెన్సీ రూపంలో కానుకలు అందజేశారు. రెండేళ్ల ప్రజాపాలనలో వచ్చిన మార్పులకు ఆడబిడ్డలే ప్రత్యక్ష సాక్షులని, తన ప్రభుత్వానికి వారే బ్రాండ్ అంబాసిడర్లని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే జరగనున్నాయి. నిజాం కాలం నాటి ఇండో-సార్సెనిక్ వాస్తుశైలిలో నిర్మితమైన ఈ భవనంలో గతంలో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ, ఆ తర్వాత ఉమ్మడి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరిగేవి. 2014 రాష్ట్ర విభజన తర్వాత దీనిని ఏపీ అసెంబ్లీకి కేటాయించారు. అయితే ఏపీ అసెంబ్లీ అమరావతికి తరలివెళ్లడంతో ఈ భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అసెంబ్లీ మరియు కౌన్సిల్ రెండూ ఒకే ప్రాంగణంలో ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ హెరిటేజ్ భవనాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ (ఏకేటీసీ) సహకారంతో రూ.30 కోట్లతో 18 నెలల పాటు ఈ పనులు సాగాయి. ఇందులో అధునాతన డ్రైనేజీ, ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. సీఎం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కోసం ప్రత్యేక ఛాంబర్లు, మీడియా హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ భవనం పార్లమెంట్ తరహాలో ఎంతో అద్భుతంగా ఉందని, సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించామని మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు జూబ్లీహాల్‌లో మండలి సమావేశాలు జరుగుతుండగా, ఇకపై ఆ హాల్‌ను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. అలాగే ఉభయ సభల సంయుక్త సమావేశాల కోసం కొత్త సెంట్రల్ హాల్ నిర్మించే యోచనలో కూడా ప్రభుత్వం ఉంది.

## రాష్ట్రపతి పదవికి అత్యున్నత గౌరవం దక్కాలి...

అది ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు అని పవన్ కల్యాణ్ హితవు పలికారు. వెస్ట్ బెంగాల్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎదురైన పరిణామాలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ద్రౌపది ముర్ముకు ప్రొటోకాల్ కల్పించకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఎదుర్కొన్న పరిస్థితులు అత్యంత బాధాకరమని....అవి తనను తీవ్ర ఆందోళనకు గురిచేశాయని పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.సంతాల్ సామాజిక వర్గం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఒక సదస్సును నిర్వహించినప్పుడు...అందులో ఆ వర్గానికి దక్కాల్సిన గౌరవం, ప్రాధాన్యత ఖచ్చితంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఎవరి కోసమైతే ఈ సదస్సును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారో, ఆ సంతాల్ కమ్యూనిటీకి చెందిన సభ్యులే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇబ్బందులు పడే పరిస్థితి తలెత్తడం అత్యంత విచారకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇలాంటి సాంస్కృతిక సమావేశాలు అందరినీ కలుపుకుపోయేలా...సున్నితత్వంతో కూడిన పరిపాలనా ప్రణాళికతో జరగాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హితవు పలికారు. మరోవైపు భారత రాష్ట్రపతి పదవి అనేది దేశంలోనే అత్యున్నత రాజ్యాంగ పదవి అని, ఆ పదవికి, ఆ వ్యవస్థకు ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం దక్కాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. రాష్ట్రపతి పర్యటన అంటే ఎంతో హుందాగా, పకడ్బందీగా జరగాలని, అది ఆయా రాష్ట్రాల అధికార యంత్రాంగం బాధ్యత అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనలో ప్రొటోకాల్, మర్యాదలకు భంగం వాటిల్లడం సరికాదు అని పవన్ కల్యాణ్ హితవు పలికారు. భారతదేశ అస్తిత్వంలో, మన దేశ ఖ్యాతిలో గిరిజన సమాజాలు అంతర్భాగమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు.సంతాల్ సంస్కృతి, సంప్రదాయాలు, వారి గళానికి ఎల్లప్పుడూ నిజాయతీతో కూడిన గౌరవం లభించాలని అన్నారు. గిరిజనుల మనోభావాలను దెబ్బతీసేలా, రాజ్యాంగ అధిపతికి అసౌకర్యం కలిగించేలా జరిగిందన్న పవన్ కల్యాణ్.

# ఆ 160 మంది బాలికల మృతికి ఇరాన్ ఆయుధాలే కారణం



ఆయన ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మయామికి వెళ్తున్న సమయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం, తాజా పరిణామాలపై ఆయన సుదీర్ఘంగా స్పందించారు. పాఠశాల దాడి గురించి విలేకరులు ప్రశ్నించగా ట్రంప్ ఆ ఆరోపణలను ఖండించారు. "నేను చూసిన సమాచారం, ఆధారాల ప్రకారం అది కచ్చితంగా ఇరాన్ చేసిన పనే. వారి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి చాలా అస్థిరంగా ఉంటాయి. వాటికి లక్ష్యాన్ని ఛేదించే కచ్చితత్వం అస్సలు ఉండదు. గురి తప్పి వారి పాఠశాల మీదే పడి ఉండవచ్చు తప్ప, మేము స్కూల్ పిల్లలపై దాడులు చేయం. ఇది పూర్తిగా వారి తప్పిదమే," అని ట్రంప్ స్పష్టం చేశారు. యుద్ధం పురోగతిపై ట్రంప్ పూర్తి ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తాము యుద్ధంలో గొప్ప విజయాలు సాధిస్తున్నామని, ఇరాన్ అనే "దుష్ట సామ్రాజ్యాన్ని" దాదాపు నేలమట్టం చేశామని వ్యాఖ్యానించారు. "వారి నౌకాదళంలోని 44 ఓడలను, వైమానిక దళంలోని ప్రతి విమానాన్ని మేము ధ్వంసం చేశాం. వారి క్షిపణి తయారీ కేంద్రాలపై, డ్రోన్ల నిల్వలపై తీవ్ర దాడులు జరిపాం. ఫలితంగా ఇప్పుడు ఇరాన్ నుంచి వచ్చే దాడులు నామమాత్రంగా మారాయి. యుద్ధం మొదలైన మొదటి రెండు రోజులతో పోలిస్తే, ప్రస్తుతం వారు కేవలం 9 శాతం సామర్థ్యంతోనే పోరాడుతున్నారు. వారి దగ్గరున్న 70 శాతం లాంచర్లు నాశనమయ్యాయి. అవి చాలా ఖరీదైనవి, తిరిగి సమకూర్చుకోవడం వారికి చాలా కష్టం. వారి నాయకత్వం అంతా దాదాపు అంతమైంది," అని అమెరికా విజయాలను ట్రంప్ వివరించారు. యుద్ధం ఎప్పుడు ముగుస్తుందన్న ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ, తాను కాలపరిమితిని అంచనా వేయనని, ఎంత సమయం పడితే అంత కాలం పోరాడుతామని చెప్పారు. ఇరాన్ సైన్యం దాదాపు తుడిచిపెట్టుకుపోయిందని, వారిపై మరింత తీవ్రంగా విరుచుకుపడాలా వద్దా అనేది ఇంకా నిర్ణయించలేదని అన్నారు. ఈ పర్యటనలో ట్రంప్ వెంట అమెరికా ప్రత్యేక ఎన్వాయ్ స్టీవ్ విట్‌కాఫ్ కూడా ఉన్నారు. ఆయన మాట్లాడుతూ, దౌత్యపరమైన పరిష్కారం సాధ్యమేనని, అయితే అది పూర్తిగా ఇరాన్ చేతుల్లోనే ఉందన్నారు. "గత చర్చల్లో వారు సహకరించలేదు. తమకు యురేనియం శుద్ధి చేసే హక్కు ఉందని, 11 అణుబాంబులకు సరిపడా ఇంధనం తమ వద్ద ఉందని గొప్పలు చెప్పారు. యుద్ధంలో గెలవలేని దాన్ని, చర్చల ద్వారా సాధించలేమని వారికి స్పష్టం చేశాం. కాబట్టి వారి అహంకారం, ధోరణి మారాలి," అని విట్‌కాఫ్ అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన తర్వాత పరిస్థితులు తీవ్రరూపం దాల్చాయి. దీనికి ప్రతీకారంగా ఇరాన్.. బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, జోర్డాన్ వంటి దేశాలపై క్షిపణి దాడులు చేసింది. అయితే, ఇరాన్ సైనిక పాటవం ఇప్పుడు పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రపంచం నుంచి ఒక పెద్ద "క్యాన్సర్"ను తొలగిస్తున్నామని ట్రంప్ అభివర్ణించారు.

## గల్ఫ్ దేశాలపై ఇరాన్ భీకర దాడులు...
# కువైట్, సౌదీలలో ఉద్రిక్తత

ఢిల్లీ: గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. ఆదివారంతో ఈ ప్రాంతీయ యుద్ధం రెండో వారంలోకి అడుగుపెట్టింది. కువైట్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ మరోసారి క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకున్నాయి. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఇంధన ట్యాంకులే లక్ష్యంగా శత్రు డ్రోన్లు చొరబడ్డాయని ఆ దేశ సైన్యం వెల్లడించింది. వీటిని అడ్డుకునే క్రమంలో పడిన శకలాల వల్ల కొన్ని పౌర నివాసాలకు నష్టం వాటిల్లింది. ముందుజాగ్రత్త చర్యగా కువైట్ నేషనల్ ఆయిల్ కంపెనీ ముడి చమురు ఉత్పత్తిని తగ్గించింది. ఇక సౌదీ అరేబియాలో రాజధాని రియాద్‌లోని దౌత్య కార్యాలయాలు, అమెరికా బలగాలున్న 'ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్' లక్ష్యంగా వచ్చిన 15 డ్రోన్లు, 3 బాలిస్టిక్ క్షిపణులను గాల్లోనే ధ్వంసం చేసినట్లు సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఖతార్‌పై ప్రయోగించిన 12 క్షిపణులను కూడా విజయవంతంగా అడ్డుకున్నారు. దుబాయ్ విమానాశ్రయం పరిసరాల్లో గుర్తుతెలియని వస్తువును కూల్చివేయడంతో, విమానాశ్రయాన్ని కాసేపు మూసివేశారు. ఆకాశంలో జరిగిన ఈ ఇంటర్‌సెప్షన్ వల్ల రాలిన శకలాలు తగిలి ఒక పాకిస్థాన్ జాతీయుడు మరణించాడు. ఈ పరిణామాలపై యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జాయెద్ స్పందిస్తూ.. "ప్రస్తుతం ఎమిరేట్స్ యుద్ధంలో ఉంది, దీని నుంచి మనం మరింత బలంగా బయటపడతాం" అని జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఫిబ్రవరి 28న యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 221 బాలిస్టిక్ క్షిపణులు, 1300కు పైగా డ్రోన్లను గుర్తించినట్లు యూఏఈ రక్షణ శాఖ తెలిపింది. ఇకపై దాడులు చేయబోమని ఇరాన్ అధ్యక్షుడు గల్ఫ్ దేశాలకు క్షమాపణలు చెప్పినప్పటికీ, ఆ దేశ జ్యుడీషియరీ చీఫ్ మాత్రం శత్రువుల స్థావరాలపై దాడులు కొనసాగుతాయని హెచ్చరించడం గమనార్హం. గల్ఫ్ దేశాలకు అమెరికా మిత్రదేశం కావడం, అక్కడ అమెరికా సైనిక స్థావరాలు ఉండటంతో యూఏఈపై ఇరాన్ ఎక్కువగా గురిపెట్టినట్లు తెలుస్తోంది.

## బెంగాల్ యువతకు దీదీ బంపర్ ఆఫర్ 10వ తరగతి పాస్ అయితే చాలు.. నెలకు రూ.1,500 భృతి!

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓ కీలకమైన ఎన్నికల హామీని ప్రకటించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను ఆకట్టుకునే లక్ష్యంతో 'యువశక్తి' అనే కొత్త పథకాన్ని ఆమె తెరపైకి తెచ్చారు. ఈ పథకం కింద అర్హులైన యువతీ యువకులకు నెలకు రూ.1,500 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపారు. 2026 ఎన్నికల్లో గెలిచి, వరుసగా మూడోసారి (హ్యాట్రిక్) అధికారాన్ని నిలబెట్టుకోవాలని మమతా బెనర్జీ పట్టుదలతో ఉన్నారు. ఇందులో భాగంగానే పదో తరగతి ఉత్తీర్ణులై, ప్రస్తుతం ఎలాంటి ఉపాధి లేకుండా ఉన్న యువతకు ఈ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా ఈ మొత్తాన్ని జమ చేయనున్నారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ప్రయోజనం చేకూర్చనుందని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వం భావిస్తోంది.

ప్రతిపక్షాల విమర్శలు

ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న టీఎంసీ, ఇప్పుడు నేరుగా నగదు బదిలీ పథకాన్ని ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పథకం అమలుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే, మమత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా విమర్శిస్తోంది. కేవలం ఓట్ల కోసమే టీఎంసీ ఇలాంటి తాయిలాలు ప్రకటిస్తోందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మరింత భారం మోపుతుందని ఆరోపించింది.

## తమిళనాడులో పొత్తుల రాజకీయం.. విజయ్ పార్టీకి ఎన్డీయే ఆహ్వానం

తమిళనాడు: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ కీలక వ్యాఖ్యలు చేసింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ... అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీయే కూటమిలో చేరాలని బీజేపీ ఆహ్వానించింది. డీఎంకే వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా ఉండేందుకే ఈ ప్రతిపాదన చేస్తున్నామని స్పష్టం చేసింది. ఈ మేరకు తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని ఆయన అన్నారు. శాంతిభద్రతల వైఫల్యం, నిత్యావసరాల ధరల పెరుగుదల, అవినీతి ఆరోపణల వంటి అంశాలతో ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. ఈ వ్యతిరేకతను గమనించే డీఎంకే.. తన కూటమిని విస్తరించేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఇటీవల డీఎండీకేకు రాజ్యసభ సీటు కేటాయించడంపై డీఎంకే కూటమిలోని వీసీకే, వామపక్షాల వంటి పాత మిత్రపక్షాలు అసంతృప్తితో ఉన్నాయని ప్రసాద్ తెలిపారు. ఈ నేపథ్యంలో, డీఎంకేకు వ్యతిరేకంగా ఉన్న రాజకీయ శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. విపక్షాలు విడివిడిగా పోటీ చేస్తే అది అధికార పార్టీకే మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. డీఎంకేను అధికారంలోకి రాకుండా నిలువరించడమే విజయ్ లక్ష్యమైతే, ఆయన ఎన్డీయే కూటమిలో చేరడం ఉత్తమమని ప్రసాద్ సూచించారు. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు తమిళనాడులోని రాజకీయ పరిస్థితులను, గత ఎన్నికల సరళిని జాగ్రత్తగా అంచనా వేసుకోవాలని విజయ్‌కు హితవు పలికారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్రానికి చాలా కీలకమని, డీఎంకేకు వ్యతిరేకంగా 'ఐక్య ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయం' కోసం అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మహిళా సాధికారతే లక్ష్యం మహిళా దినోత్సవం వేళ సీఎం చంద్రబాబు సందేశం

అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం ద్వారా ప్రారంభమైన మహిళా సాధికారత ప్రస్థానం, నేడు వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే స్థాయికి చేరుకుందని ఆయన పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని సీఎం వివరించారు. ప్రధానంగా 'తల్లికి వందనం', 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 'దీపం-2' ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, మరియు వితంతువులకు 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల వంటి పథకాలు మహిళలకు అండగా నిలుస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. ఉద్యోగ కల్పనలోనూ మహిళలకు పెద్దపీట వేసామని, మెగా డీఎస్సీ ద్వారా 7,955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 993 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. అలాగే అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీని అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. రాష్ట్రంలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే తమ లక్ష్యమని, ఇందులో భాగంగా ఇప్పటికే లక్ష మందిని మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లుగా మార్చామని సీఎం పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళల భద్రత, గౌరవం, స్వేచ్ఛ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా మరిన్ని విజయాలు సాధించేందుకు అందరి సహకారం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

## ఆకాశంలో సగం కాదు... నింగీ నేలా మీరే మహిళలకు నారా లోకేశ్ శుభాకాంక్షలు

అమరావతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం సోషల్ మీడియా వేదికగా మహిళల త్యాగాలను, శక్తిని కొనిడుతూ ఓ ఆసక్తికరమైన సందేశాన్ని విడుదల చేశారు. "అమ్మా.. నీవు ఆకాశంలో సగం కాదమ్మా.. నింగీ నేలా నీవే. ఈ సృష్టి మీది.. మా జన్మ మీది" అంటూ మహిళల ప్రాధాన్యతను లోకేశ్ గొప్పగా వర్ణించారు. అమ్మ, భార్య, సోదరి, కుమార్తె, పిన్ని, మరదలు ఇలా ప్రతి రూపంలోనూ మనల్ని కంటికి రెప్పలా కాపాడే మాతృమూర్తులందరికీ వందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా తన కుటుంబం, పార్టీ మహిళల కోసం చేసిన కృషిని లోకేశ్ గుర్తుచేశారు. మహిళలను గౌరవించాలనే నైతిక విలువలను తన తల్లి చిన్నప్పుడే నేర్పించారని, దివంగత ఎన్టీఆర్ ఆడపడుచులకు ఆస్తిహక్కు కల్పిస్తే.. తన తండ్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు బాటలు వేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి', 'తల్లికి వందనం' వంటి పథకాల ద్వారా మహిళలకు అండగా నిలుస్తోందని, ఇంటికో మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. భావితరాల్లో మహిళల పట్ల గౌరవం పెంచేందుకు విద్యావ్యవస్థలో కీలక మార్పులు చేశామని లోకేశ్ వెల్లడించారు. నైతిక విలువల సలహాదారుగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును నియమించి, వారి సూచనలతో పాఠ్యాంశాల్లో మార్పులు చేసినట్లు చెప్పారు. పాఠ్యపుస్తకాల్లో స్త్రీ, పురుషులను సమానంగా చూపే చిత్రాలనే ముద్రించామన్నారు. సమాజంలో తరచూ వినిపించే "ఆడపిల్లలా ఏడవొద్దు", "గాజులు తొడుక్కోలేదు", "చీర గాజులు పంపిస్తా" వంటి మాటలు ఎవరు మాట్లాడినా తప్పేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే సినిమాలు, వెబ్ సిరీస్‌లలో మహిళలను కించపరిచే భాష, సన్నివేశాలు ఉండకూడదని తాను పోరాడుతున్నట్లు చెప్పారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళామూర్తుల సహనానికి, శక్తికి లోకేశ్ పాదాభివందనం చేశారు.

## చిరంజీవి తదితరులకు అభినందనలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను ప్రకటించిన స్పెషల్ ఫిల్మ్ అవార్డుల విజేతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సినీ రంగంలో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులకు ఈ పురస్కారాలు దక్కడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అవార్డులకు ఎంపికైన వారందరికీ సీఎం తన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది ప్రకటించిన అవార్డుల్లో ప్రతిష్ఠాత్మక ఎన్టీఆర్ జాతీయ సినీ పురస్కారానికి మెగాస్టార్ కొణిదెల చిరంజీవి ఎంపిక కాగా.. పైడి జయరాజ్ అవార్డుకు విలక్షణ నటుడు కమల్ హాసన్ ఎంపికయ్యారు. అలాగే అక్కినేని నాగేశ్వరరావు ఫిల్మ్ అవార్డుకు సహజనటి జయసుధ ఎంపికయ్యారు. దర్శక దిగ్గజం సింగీతం శ్రీనివాసరావుకు బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు, సీనియర్ నిర్మాత అశ్వినీదత్‌కు నాగిరెడ్డి - చక్రపాణి అవార్డు దక్కాయి. ప్రజా సమస్యలను తన సినిమాల ద్వారా ప్రతిబింబించే ఆర్ నారాయణమూర్తికి టీఎల్ కాంతారావు ఫిల్మ్ అవార్డు, రమేష్ ప్రసాద్‌కు రఘుపతి వెంకయ్య అవార్డు, ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజకు సి.నారాయణరెడ్డి ఫిల్మ్ అవార్డు లభించాయి. తెలుగు

## పది పరీక్షలకు అన్ని సౌకర్యాల ఏర్పాట్లతో సిద్ధం.

**నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం**



(నేటిశుభోదయ)మార్చి08.:సిరికొండ మండలంలో పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఈఓ రాములు తెలిపారు. మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షల కోసం మండలంలో ప్రభుత్వ పాఠశాల సిరికొండ, పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల, వాల్గొట్ ప్రభుత్వ పాఠశాల, కొండపూర్ ప్రభుత్వ పాఠశాలలో 4 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 696 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల మధ్య తగిన గడువు ఉందని, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.

## మహిళల సాధికారతే సమాజ ప్రగతి మూలం.

**సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.నర్సయ్య**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**




(నేటిశుభోదయ)మార్చి08.:సమాజ అభివృద్ధి, పురోగతికి మహిళల సాధికారతే మూలమని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య తెలిపారు. రేపటి 'అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని" పురస్కరించుకొని శనివారం సత్యశోధక్ పాఠశాలలో విద్యార్థులు 'హ్యాపీ ఉమెన్స్ డే' అనే ఆంగ్ల అక్షరాల క్రమంలో కూర్చొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడమైనది. తదనంతరం ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య మాట్లాడుతూ కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. బాధ్యతలను కర్తవ్యంగా స్వీకరించి కుటుంబ విలువలను పరిరక్షిస్తూ సమాజ పురోగతికి మహిళలు చేస్తున్న సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఆధునిక సమాజంలో మహిళల విద్య, సాధికారత మరియు హక్కులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అవసరమని, మహిళల పట్ల గౌరవభావం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. మహిళల ప్రతిభను ప్రోత్సహించి సమాన అవకాశాలు కల్పించినప్పుడు సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పురపాలక శాఖలో ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఏర్పాటు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం**



(నేటిశుభోదయ)మార్చి 08.:భీంగల్ పట్టణంలో శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా "ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఈరోజు మున్సిపల్ మరియు మెప్మా ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ బొదిరె నాగమణి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని. మహిళల కొరకు ప్రభుత్వం అనేక కార్యక్రమలు చేపడుతుందన్నరు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లకు మరియు శానిటేషన్ ఉద్యోగులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సంటి లత నర్సయ్య, కౌన్సిలర్ పర్సకుశలత అనంతరావు, సందీప్, సంగ్యా నాయక్, మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఒకటవ వార్డు, రెండవ వార్డులల్లో జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను కమిషనర్ గోపు గంగాధర్ కౌన్సిలర్ తో కలిసి పరిశీలించారు. అలాగే మున్సిపల్ కార్యలయంలో మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతల్లో ఉన్న చెడిపోయిన వస్తువులను తొలగించడం జరిగింది.



## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి



పాలెపు విజయ వెంకటరమణ ఖమ్మం, నేటి శుభోదయ : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అని ఖమ్మం నగర పాలక సంస్థ 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 44వ డివిజన్ లోని మహిళా మున్సిపల్ కార్మికులను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా 44వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ మాట్లాడుతూ భవిష్యత్తులో మహిళలు విద్యాతో పాటు ప్రతి రంగంలో పట్టుదల తో రాణించి తాము ఎంచుకున్న రంగంలో నూతన సంస్కరణలకు అనుగుణంగా అభివృద్ధిలో పోటీ పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాలెపు వెంకటరమణ, నగర పాలక సంస్థ కార్మికులు, జువాన్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల డిగ్రీ కళాశాల లో మహిళా దినోత్సవం వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నందు మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సునీత అధ్యక్షత వహించి, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి సునీత మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని తెలియజేశారు. గురుకులాలలో విద్యతో పాటు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఉన్న తరుణంలో కళాశాలలోని స్వీపింగ్ అండ్ శానిటేషన్ కమిటీలో పనిచేస్తున్న మహిళలను సత్కరించి, కళాశాలలో పరిశుభ్రతను పాటించడంలో వీరి సేవలు మరువలేనివని కొనియాడారు. విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్(ఇంచార్జ్)కే కల్పన, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొని జయప్రదం చేశారు.



## అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యంపై అవగాహనకు 'పర్పుల్ రైడ్' బైక్ ర్యాలీ

**అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనే జింగ్ డైరెక్టర్ డాక్టర్ . సంగితా రెడ్డి జెండా ఊపి ప్రారంభించిన 'పర్పుల్ రైడ్' మహిళా దినోత్సవ ర్యాలీ**

హైదరాబాద్, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు అపోలో ఆసుపత్రులు, పర్పుల్ రైడ్ సంయుక్తంగా ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించాయి. జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని అపోలో ఆసుపత్రి వరకు కొనసాగింది. సుమారు వెయ్యికి పైగా మహిళలు పాల్గొని ఉత్సాహంగా ర్యాలీని విజయవంతం చేశారు. న్యాయం, గౌరవానికి





ప్రతీకగా భావించే పర్పుల్ రంగు సందేశాలతో తెలుపు టీషర్టులు ధరించి మహిళలు పాల్గొన్నారు.ర్యాలీ ప్రారంభ కార్యక్రమంలో అపోలో ఆసుపత్రుల జాయింట్ మేనే జింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగితా రెడ్డి మాట్లాడుతూ, మహిళలు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని ముందుగా చూసుకుంటూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. గుండె జబ్బులు, స్తన మరియు గర్భాశయ గర్భద్వార క్యాన్సర్లు, మధుమేహం, రక్తహీనత వంటి వ్యాధుల కోసం క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం చాలా అవసరమని చెప్పారు. ముందస్తు పరీక్షల ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చని, ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు.ఆరోగ్య రంగంలో సాంకేతికత ప్రాధాన్యాన్ని వివరించిన ఆమె, ఏఐ ఆధారిత ఆరోగ్య అంచనాలు ద్వారా వ్యాధి ప్రమాదాలను ముందుగానే గుర్తించి సమయానికి వైద్య సలహాలు పొందవచ్చన్నారు. మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు.ఈ సందర్భంగా అపోలో ఆసుపత్రుల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సీఈఓ తేజస్వి రావు వీరేపల్లి మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని, మహిళలు బైక్ నడపలేరనే భావన ఇప్పుడు పాతబడి పోయిందన్నారు. ఈ ర్యాలీ ద్వారా మహిళల సాధికారతతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం లక్ష్యమని చెప్పారు.క్యాంపెయిన్‌కు అనుబంధంగా ఉన్న డాక్టర్ రోషన్ మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్య పరీక్షలు, వ్యాయామం, ముందస్తు స్క్రీనింగ్‌పై దృష్టి పెట్టడం ద్వారా జీవనశైలి వ్యాధులను నివారించవచ్చన్నారు. మహిళల ధైర్యం, సామర్థ్యాన్ని ఈ ర్యాలీ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని అపోలో ఆసుపత్రి వైద్యులు పాల్గొన్న వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సాధారణ ఆరోగ్య సమస్యలు, జీవనశైలి వ్యాధులు, ముందస్తు నిర్ధారణ ప్రాధాన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఉచిత వైద్య సలహాలు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ కు ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం, సమాజం కలిసి సహకరించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా మేయర్ ని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నాయకులు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు సౌజన్య, కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల, రఫీదా బేగం,రుద్ర గాని శ్రీదేవి, తోట ఉమారాణి, కొత్త సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, గౌస్, పాల్వంచ కృష్ణ, సత్యనారాయణ, సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఖమ్మం లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్ నిజాంపేటలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్ హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంటి యజమానులకు మేయర్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల సాకారం అవుతోందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరి, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ పి వి వ్యాక్సినేషన్ ను ప్రారంభించిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ ను ఆదివారం ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ నిల్వ కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను, వైద్య సిబ్బంది ఏర్పాట్లను మేయర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మహిళలు, బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఎంతో కీలకమని తెలిపారు. చిన్న వయసులోనే ఈ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే కొన్ని రకాల వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకుని తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్ లను సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ఫాతిమా జోహార, ఆసుపత్రి వైద్యులు, నర్సులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ లో బిసిసమాజ్ (బి సి టైమ్స్) ఆత్మీయ సభ







నేటి శుభోదయ వికారాబాద్ 8 మార్చి :బీసీ సమాజ్ మరియు బీసీ టైమ్స్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాధించిన నాయి బ్రాహ్మణ సర్పంచులకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆత్మీయ అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సభలో గెలుపొందిన సర్పంచులను శాలువా కప్పి మూమెంటో అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలం యావాపూర్ గ్రామ సర్పంచ్ శివనీల లక్ష్మణ్ కూడా పాల్గొన్నారు. నాయి బ్రాహ్మణ సమాజానికి గ్రామస్థాయిలో నాయకత్వం వహిస్తూ సేవలు అందిస్తున్న సర్పంచులను అభినందించడం గర్వకారణమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.

## విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో ఎడ్యుకేషనల్ టూర్ ప్రోగ్రాం







నేటి శుభోదయ వికారాబాద్ 08 మార్చి: వికారాబాద్ విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించిన ఎడ్యుకేషనల్ టూర్ విద్యార్థులు పాఠ్యపుస్తకాలలో మాత్రమే కాకుండా ప్రత్యక్ష అనుభవాల ద్వారా కూడా విజ్ఞానం పొందాలని లక్ష్యంగా పెట్టుకొని విశ్వ భారతి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎడ్యుకేషనల్ టూర్ నిర్వహించారు. ఈ టూర్‌ను కళాశాల చైర్మన్ సత్యనారాయణ గౌడ్ ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మరియు బసవరాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎడ్యుకేషనల్ టూర్ ద్వారా విద్యార్థులకు విద్యా సంబంధిత అవగాహనతో పాటు ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక విలువల గురించి కూడా తెలియజేశారు. వివిధ ప్రదేశాలను సందర్శిస్తూ అక్కడి చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మికత మరియు సమాజానికి ఉపయోగపడే అంశాలపై అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. దీనివల్ల విద్యార్థులకు కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం కలిగింది. ఈ విజ్ఞాన యాత్రలో బి.ఏ, బి.కాం మరియు సైన్స్ విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టూర్ విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన కళాశాల చైర్మన్ సత్యనారాయణ గౌడ్ మరియు ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి గారికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎడ్యుకేషనల్ టూర్ విద్యార్థుల జ్ఞానాన్ని విస్తరించడమే కాకుండా వారికి మంచి అనుభవాన్ని కూడా అందించింది.

## నేటి నుండి 14 వరకు ఆరు రోజులపాటు మినీ సరస్ మేళా : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, నేటి శుభోదయ ::: నేటి నుండి ఈ నెల 14 వరకు ఆరు రోజుల పాటు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, నాబార్డ్ సంయుక్తంగా మినీ సరస్ మేళా ను నిర్వహించనున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆరు రోజులపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని స్వయం సహాయక సంఘాల సభ్యులతో తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 9 గంటల వరకు ఇల్లందు క్రాస్ రోడ్ టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వెనుక కూరగాయల మార్కెట్ ప్రక్కన ఉన్న హెల్త్ మార్కెట్ లో ఇట్టి మినీ సరస్ మేళా ను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. మినీ సరస్ మేళా ను జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ సందర్శించి, స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తులను కొని, వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో గర్భాశయ క్యాన్సర్ నివారణ : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**- తల్లితండ్రుల ఆమోదంతో కౌమార దశ బాలికలకు హెచ్.పి.వి. టీకా**

**- దేశ, విదేశాల్లో నర్సింగ్ విద్యార్థినులకు మంచి డిమాండ్**

**- హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ తో మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని రేడియాలజీ హబ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ, మహిళలకు వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం వ్యాక్సిన్ వచ్చిందని అన్నారు. కౌమార బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే గర్భాశయ క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని, ఒకే మోతాదులో ఇవ్వనున్న హెచ్.పి.వి. టీకా గర్భాశయ క్యాన్సర్ నుండి రక్షణ కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని, టీకా సురక్షితమైనదని, ఖమ్మం జిల్లాలో ఉన్న బాలికలకు తల్లిదండ్రుల ఆమోదంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా హెచ్.పీ.వి. టీకా వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి, అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం బిఎస్సీ నర్సింగ్ విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హెల్త్ కేర్ లో నర్సులకు ప్రస్తుతం బాగా డిమాండ్ ఉందని తెలిపారు. ఆసుపత్రిలో పని చేసే అవకాశాలు మాత్రమే కాకుండా మన దేశంలో రోజు రోజుకు వృద్దులను చూసుకునేందుకు నర్సుల అవసరం పెరుగుతోందని అన్నారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా మన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అనేక అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. చదువుకునే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నర్సులు కొంత కాలం పని చేయడం వల్ల వారికి మంచి అనుభవం కలుగుతుందని, గ్రామీణ ప్రాంతంలో పరిస్థితులు గురించి అవగాహన పొంది భవిష్యత్తులో విధుల నిర్వహణ సమయంలో మెరుగ్గా పనిచేయగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా భజన మందిరం శంకుస్థాపన స్థాపన.

**-ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేందుకు భజన మందిరాలు.**



ఏన్కూరు, (ఎమ్మెస్ గోపాలరావు, నేటి శుభోదయ):::ఏన్కూర్ మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన ఇందిరానగర్ కాలనీలో సీతా రామాంజనేయ భజన మందిరం శంకుస్థాపన వైభవంగా ఆదివారం నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చారణ ల మధ్య పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సన్నాయి మేళాల తో అంగరంగ వైభవంగా నిర్వహించారు .ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేందుకు భజన మందిరాలు ఎంతో ఉపయోగపడతాయని , ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని కలిగి ఉండటం వల్ల వ్యక్తుల్లో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భజన మందిరం కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భజన మందిరం కమిటీ సభ్యులు ,భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం.

**కేసీ తండా సర్పంచ్ జార్పుల రమేష్.**

**తమ్మడపల్లి సర్పంచ్ కమ్మ చిచ్చు వెంకటేష్.**

**ముఖ్య అతిథులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దండం రామిరెడ్డి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 8:మర్రిగూడ మండలం పరిధిలోని తమ్మడపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం రథోత్సవ కార్యక్రమం కేసీ తండా జార్పుల రమేష్ ఆధ్వర్యంలో జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ఈ జాతర ప్రత్యేకత ఎంతో ఉంది అని అన్నారు. రెండు జిల్లాల సరిహద్దులు కలిగినటువంటి ఈ వెంకటేశ్వర జాతర ప్రత్యేకత రెండు జిల్లాల ప్రజలు మొక్కులు తీర్చుకుంటారు అన్నారు. సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన



కార్యక్రమం భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా జాతరనే ఉత్సాహంగా భక్తులు సేద తీరే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించారు. ముఖ్యంగా మహిళా భక్తులు పెద్ద ఎత్తున ముడుపులు చెల్లించుకున్నారు. ఈ జాతర మహోత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దండం రామిరెడ్డి పాల్గొని ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. భక్తులు వందలాదిగా ఈ జాతరలో పాల్గొన్నారు రెండు జిల్లాల ప్రజలు దేవుడి యొక్క ఆశీస్సులతో సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో దేవుడు యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. జాతర మహోత్సవ కార్యక్రమంలో దేవుడి సేవలో ఉన్న సేవకులు కేసీ తండా ఉపసర్పంచ్ జార్పుల మున్న. మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, వార్డు నెంబర్ పిక్కు నాయక్, సహకార బ్యాంకు వైస్ చైర్మన్ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు నాయక్, రాజు అరవింద్, జైపాల్ యూత్ నాయకులు, తమ్మడపల్లి గ్రామ భక్తుల్లో మాజీ సర్పంచ్ నరసింహ గౌడ్, కొట్టం శ్రీనివాస్ సీనియర్ నాయకులు, శివ యాదవ్, వెంకటాచారి, తదితర భక్తజనం వందల సంఖ్యల్లో జాతర మహోత్సవంలో పాల్గొన్నారు.

## మహిళలు సమాజానికి ఆదర్శం మహిళా దినోత్సవ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే

**-ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి -స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు.**





నారాయణఖేడ్ మార్చి 8 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా వివరించారు.ఆసుపత్రిలో ప్రజలకు సేవలందిస్తున్న మహిళా సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, వారి సేవాభావం సమాజానికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వై. పండరి ఆధ్వర్యంలో అవుత్ పూర్‌లో మహిళలకై ప్రత్యేకంగా ఏర్పాటైన వేడుక



నారాయణఖేడ్ మార్చి 8 నేటి శుభోదయ ప్రతినిధి :ఖేడ్ నియోజకవర్గం పరిధిలోని నాగల్ గిద్ద మండలం అవదత్ పూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్ మరియు సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గ్రామంలోని మహిళల సాధికారత, వారి సేవలను గౌరవించడం మరియు సమాజంలో మహిళల పాత్రను గుర్తు చేసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ మహిళా సమాఖ్య కార్యదర్శి వై. విమల, 10.వ వార్డు సభ్యురాలు బి. అక్షిత, గ్రామ సీనియర్ మహిళలు నర్సమ్మ, ఈరమ్మ తదితర మహిళలను శాలువాలతో సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు కుటుంబం, సమాజం అభివృద్ధిలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, మహిళల ప్రగతితోనే సమాజం ముందుకు సాగుతుందని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యుస్సుబ్, రాజు స్వామి, సుందర్, గ్రామ మహిళా సమాఖ్య వీఓఏ జీతప్ప, గ్రామ పంచాయతీ కార్మికుడు గణపతి మరియు గ్రామానికి చెందిన పలువురు మహిళలు, యువకులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: వారం రోజుల వ్యవధిలో ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని పారిశుద్ధ్య నిర్వహణను 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఆస్పత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ కేంద్ర భవనం నిర్మాణ పనులను, పార్కింగ్ స్థలం, ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆర్ఎంఓ లు ఆసుపత్రి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సిబ్బంది హాజరు నుంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు



అందుతున్నాయా లేదా అనే అంశం వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వద్ద పార్కింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఒక ఏజెన్సీ గుర్తించి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో పనికి రాని పాత ఫర్నిచర్, ఎక్విప్మెంట్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ కూడా చెత్త ఉండటానికి ఆస్కారం ఉండవద్దని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి నిబంధనల ప్రకారం 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నప్పటికి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా ఆసుపత్రిలో స్పష్టమైన మార్పు కనిపించాలని, పారిశుధ్య సిబ్బందికి సరిగ్గా డ్యూటీ కేటాయిస్తూ ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఆవరణలో నిర్మించనున్న రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా నాణ్యతతో చేపట్టాలని, ఆసుపత్రిలో అవసరమైన టాయిలెట్స్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పారిశుద్ధ్య స్టాఫ్ నియమించి వేగంగా ఆసుపత్రి, పరిసరాలు క్లీన్ చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**– పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వీ. రాకేష్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను నట్టేట ముంచు తున్నాయని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వీ. రాకేష్ ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఎన్ వి రాకేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడది లోపే 1.90 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, నేడు కనీసం నిరుద్యోగుల వైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ అమలుకు నోచుకోలేదని, నిరుద్యోగ భృతి ఊసే లేదని మండిపడ్డారు. ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లు, లైబ్రరీల చుట్టూ తిరుగుతూ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా ఉన్న యువత, నోటిఫికేషన్లు లేక తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా, కేంద్రంలోని నరేంద్ర మోడీ




ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, నేడు ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. కులం, మతం పేరుతో విద్యార్థులను, యువకులను పక్కదారి పట్టిస్తూ అసలు సమస్యలను విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. పీజీలు, పీహెచ్‌డీలు పూర్తి చేసిన వారు కూడా ఉపాధి లేక డిగ్రీ పట్టాలతో రోడ్ల పైన తిరుగుతున్న పరిస్థితి దేశంలో నెలకొందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో ఆర్భాటంగా రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రకటించిందని, దీని కింద 5 లక్షల మందికి రూ 3 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తామని ఆశ చూపిందని గుర్తు చేశారు. అయితే, దరఖాస్తులు చేసుకుని ఏడాది గడుస్తున్నా, నేటికీ చాలా మంది అర్హులకు రుణాలు అందలేదని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లోపించిందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి అన్ని ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలి నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.రాజీవ్ యువ వికాస పథకాన్ని తక్షణమే అర్హులకు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని, నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలి, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించకుంటే, ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఎన్.వీ. రాకేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జిక్కుల భరత్, ఉపాధ్యక్షులు సిహెచ్ ధరణి కృష్ణ నాయకులు గోద్దెటి అశోక్ ఇస్లావత్ రమేష్ మామిడాల వెంకటేష్ కొత్త రమేష్ మాలాది వెంకటేష్ పాల్గొన్నారు.

## ఖమ్మం మహిళా జర్నలిస్టులకు ఘన సన్మానం


**- డబ్ల్యూజేఐ, ఖమ్మం సుమన్ టీవీల సంయుక్త ఆధ్వర్యంలో సత్కారం శాలువాలతో సన్మానం, చీరెలు మెమేంటోల అందజేత**

**- హాజరైన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), ఖమ్మం సుమన్ టీవీల సంయుక్త ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్టులు, న్యూస్ రీడర్లు, వాయిస్ ఓవర్ ఆర్టిస్టుల సన్మానోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ఖమ్మం లేక్ వ్యూ క్లబ్ (సీక్వెల్ రిసార్ట్స్)లో జరిగిన ఈ సన్మానోత్సవంలో సి. హెచ్ సూర్య కుమారి (సీనియర్ జర్నలిస్ట్), కె. వినీత (సుమన్ టీవి ), ఎం. నవ జీవన ప్రియ (మనం జర్నలిస్ట్), షేక్ షాహిన్ (యూట్యూబర్), వైదేహీ (సుమన్ టీవి), నాయిని స్వాతి (వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్), అడబాల మహేశ్వరి (సుమన్ టీవి)లను డబ్ల్యూజేఐ నాయకులు, ఖమ్మం సుమన్ టీవి ప్రతినిధులు ఘనంగా శాలువాలతో సత్కరించి, మెమేంటోలను అందజేశారు. చీరెలను బహూకరించారు. ఈ సందర్భంగా డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ అధ్యక్షతన జరిగిన సభలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), జిల్లా కోకన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, నాగరాజు దేవర, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, ఖమ్మం సుమన్ టీవి ఇంచార్జ్ అమరనేని రామకృష్ణ, సుమన్ టీవి లీగల్ ప్రతినిధి స్వరూప్ మాట్లాడుతూ నేటి సమాజ గమనాన్ని మార్చడంలో, ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ రంగంలో మహిళలు అడుగు పెట్టడం ఒక ఎత్తయితే, సవాళ్లను ఎదుర్కొని రాణించడం మరో ఎత్తుని పేర్కొన్నారు. ఒకప్పుడు జర్నలిజం అంటే కేవలం పురుషులకే పరిమితమైన రంగం అనే భావన ఉండేదని, కానీ నేడు ఆ భావన పటాపంచ లైందన్నారు. క్షేత్ర స్థాయిలో వార్తల సేకరణ నుండి, స్టూడియోలో చర్చల నిర్వహణ వరకు మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని కొనియాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను, అణచివేతలను వెలుగులోకి తీసుకు రావడంలో సామాజిక స్పృహ కలిగిన మహిళా జర్నలిస్టులు ముందుంటున్నారని ప్రశంసించారు. యుద్ధ ప్రాంతాలు, ప్రకృతి వైపరీత్యాలు, క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రాణాలకు తెగించి మహిళా జర్నలిస్టులు రిపోర్టింగ్ చేస్తున్నారని గుర్తు చేశారు. ఒక మహిళా జర్నలిస్టులు రాసే వార్తల వెనుక కేవలం సమాచారం మాత్రమే ఉండదని, ఒక తపన, ఒక పోరాటం, సమాజం పట్ల బాధ్యత ఉంటుందన్నారు. నేటి డిజిటల్ యుగంలో జర్నలిజం ఎంతో వేగంగా మారుతున్నా, పని ఒత్తిడి పెరుగుతున్నా, ఏమాత్రం వెనకడుగు వేయకుండా పురుషులతో సమానంగా, కొన్ని సార్లు వారి కంటే మిన్నగా పని చేస్తున్న తీరు అమోఘమన్నారు. మహిళా జర్నలిస్టులను సన్మానించడం అంటే కేవలం ఒక వ్యక్తిని గౌరవించడం కాదని, వారు పడుతున్న శ్రమను, వారి వృత్తి పట్ల వారికి ఉన్న నిబద్ధతను గుర్తించడమని పేర్కొన్నారు. అడ్డంకులను అధిగమించి, అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుని ముందుకు సాగుతున్న ప్రతి మహిళా జర్నలిస్టుకు ఈ సన్మానం ఒక చిన్న కృతజ్ఞత మాత్రమేనని పేర్కొన్నారు. వారు మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ డబ్ల్యూజేఐ, ఖమ్మం సుమన్ టీవిల సంయుక్త ఆధ్వర్యంలో మీడియా రంగంలో పని చేస్తున్న మహిళలను ఘనంగా సన్మానించడం అభినందనీయమన్నారు. గతంలో ఎవరూ ఇటువంటి కార్యక్రమాలు చేయలేదన్నారు. ఈ సన్మానోత్సవంలో డబ్ల్యూజేఐ జిల్లా కోకన్వీనర్ ఎన్. రామకృష్ణ, జిల్లా నాయకులు జి. నారాయణ రావు, పోటు శ్రీనివాస రావు, ఎనిగళ్ళ శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్, ఖమ్మం సుమన్ టీవి సలహాదారులు మచ్చ గౌతమ్, పోటు వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా భంగం: నారాయణఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రావుల శ్రీశైలం పై బాధిత కుటుంబం ఫిర్యాదు







**ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘన ఖేడ్ ఎస్సై రావుల శ్రీశైలం**

**-అరాచక శక్తుల చర్యలపై కసరత్తు**

నారాయణఖేడ్ మార్చి 8 నేటి శుభోదయ ప్రతినిధి :నారాయణఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రావుల శ్రీశైలంమరియు అరాచక శక్తుల పై చర్యలకు కోరిన న్యాయవాది భువనేశ్వరి, బాదితుల విజ్ఞప్తులను పరిశీలించి, సంఘ విద్రోహ శక్తులపై ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకుండా ఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రావుల శ్రీశైలం, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తూ, సంఘ విద్రోహ శక్తులతో కలసి బాధితుల కుటుంబానికి ఇబ్బందులు కలిగించారు. ప్రత్యేకంగా, బాధితుల లో న్యాయవాది అయిన భువనేశ్వరి ఇంటి ముందు ఆగ్నేయ మూల రోడ్డులో కర్ర దుంగలను అడ్డంగా పెట్టి నారాయణఖేడ్ జూనియర్ సివిల్ కోర్టుకు వెళ్లకుండా ఇబ్బంది కలిగించారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ సహకారంతో కర్ర దుంగ లను తొలగించి మరుసటి రోజు మంగళవారం ఉదయం 8:00 గంటలకు మున్సిపల్ సిబ్బంది వచ్చి తొలగించారు అయితే, 2/03/2026 న నారాయణఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. రావుల శ్రీశైలం మరియు అరాచక శక్తులు, ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించి, బులోరా వాహనం నిండా కర్ర దుంగలను తెప్పించి పెద్ద పెద్ద మంటలను మండిస్తూ పైశాచిక ఆనందం పొందిన నారాయణఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రావుల శ్రీశైలం మరియు అరాచక శక్తులపై చర్యలు తీసుకోవాలని ఉన్నత ఉన్నతాధికారులను కోరారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అభివృద్ధి : ఎస్పీ రోహిత్ రాజు

**– జిల్లా పోలీసు శాఖలో మహిళా అధికారులు,సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయం**

**– జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పురుషులతోపాటు సమానంగా విధులు నిర్వర్తిస్తూ మహిళా అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో కూడా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళామణులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు.




జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు, సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు. భద్రాచలం సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు.పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే మహిళా అధికారులను డిఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

## కేంద్ర బిజెపి పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలి.

**సిపిఎం మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ.**

**యాచారం మండలం మాల్ కేంద్రంలో సిపిఎం రాస్తారోకో చేసి నిరసన.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 8:యాచారం మండల పరిధిలోని మాల్ పట్టణ కేంద్రంలో గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచుతూ 60 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం యాచారం మండలం కార్యదర్శి ఆలంపల్లి నరసింహ డిమాండ్ చేశారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న యుద్ధం పేరుతో చమురు నిల్వల కొరత ఉండనున్నదనే సాకుతో గ్యాస్ ధరలు పెంచడం వల్ల ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగనున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెంచినగ్యాస్ సిలిండర్ల ధరలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు యాచారం మండల కమిటీ ఆధ్వర్యంలో మాల్ కేంద్రంలో నేడు నిరసన కార్యక్రమం చేపట్టింది. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విశ్వ గురువును అని తనకు తాను చెప్పుకునే నరేంద్ర మోడీ యుద్ధాన్ని ఎందుకు ఆపలేకపోయారని దుయ్యబట్టారు. అమెరికా చెప్పు చేతల్లో మన దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. రానున్న రోజుల్లో ఇరాన్ పై యుద్ధం కొనసాగితే పెట్రోల్ డీజిల్ ధరలు కూడా పెంచనున్నారని చెప్పారు. బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. అమెరికా ఏది చెబితే అది వినే విధంగా మన బలహీన ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చమురు దిగుమతులు చేసుకోవద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంపు చెపుతుండగా ఆయనకు మోడీమోకరిళుతున్నారని అన్నారు. ఈ విషయాలను గ్రహిస్తూ ఉన్న దేశ ప్రజలు ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులను నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ చందు నాయక్, ఆలంపల్లి జంగయ్య, మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య, మాల్ శాఖ కార్యదర్శి బట్టు సత్యనారాయణ, పార్టీ నాయకులు శేఖర్, డొంకు రమేష్, గణేష్, ప్రేమ్ కుమార్, ఈర్లపల్లి కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

**బిఎస్పి రంగారెడ్డి జిల్లా మహిళా ఇన్చార్జి కంబాలపల్లి శాంత కుమారి.**

**గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులు అందజేత.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 8:యాచారం మండలంలో ఆదివారం గున్ గల్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా వేడుకలు ఘనంగా జరుపుకుని రెండు గ్రామాల పరిశుద్ధ కార్మికులకి కొన్ని నిత్యవసర సరుకులు పప్పులు సబ్బులు కొబ్బరి నూనె చక్కెర కోల్గేట్ బాసన్ల సబ్బులు అశుద్ధ కార్మికులకు అందజేయడం జరిగింది మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా ఇన్చార్జి కంబాలపల్లి శాంత కుమారి మాట్లాడుతూ మహిళలంటే వంటింటికే పరిమితం చేసిన బ్రాహ్మణిజాన్ని బద్దలు కొట్టాలి కాబట్టి అశుద్ధ కార్మికులు చేతులతో మలమూత్రాలను ఎత్తిపోతే వాళ్ళు ఈ దేశంలో ఈ వ్యవస్థ ఇంకెన్నాళ్లు కొనసాగుతుంది దీనికి కారణం మనమే అని చెప్పుకోవచ్చు ఇట్టి విషయాన్ని మీ అందరితో విన్నపం చేస్తూ మీరు మళ్లీ కూడా కడుపులో పుట్టిన పిల్లలకు ఇలాంటి పని చేసే వ్యవస్థలో చేయవద్దని చెప్పండి అని సరుకులు అందజేయడం జరిగినది భూమగళ్ల కమలమ్మ కుంటి నరసమ్మ బురికి పోచమ్మ అంబి గానే మహేశ్వరి చెర్పూరి దుర్గమ్మ వరికుప్పల రమణమ్మకు సరుకులు పంపిణీ చేయడం జరిగింది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు చేశారు.

## కళలు, సంస్కృతిలో మహిళల పాత్ర అపారం

**మహిళా దినోత్సవం సందర్భంగా సందేశం ఇచ్చిన శ్రీ నందిని నృత్యాలయం గురువు కల్పన**



మంచిర్యాల మార్చి 8, :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, గురువు కల్పన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ.. మహిళలు తమలోని ప్రతిభను గుర్తించి ధైర్యంగా ముందుకు సాగితే సమాజంలో మార్పుకు మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. భారతీయ సాంప్రదాయ కళల అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కూచిపూడి వంటి శాస్త్రీయ నృత్య కళలను మహిళలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తున్నారని తెలిపారు. కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప కళారూపమని చెప్పారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు కళలు, విద్య, సేవా కార్యక్రమాలలో ముందుండి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆమె పేర్కొన్నారు. చిన్నారులకు కూచిపూడి నృత్యాన్ని బోధిస్తూ భారతీయ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించడం తన లక్ష్యమని గురువు కల్పన తెలిపారు. అలాగే మహిళలు మరియు బాలికలు కళలను నేర్చుకోవడం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారని ఆమె తెలిపారు. కళలు ఆత్మవిశ్వాసాన్ని పెంచి జీవితంలో ముందుకు సాగేందుకు ప్రేరణ కలిగిస్తాయని చెప్పారు. నృత్యం వంటి కళలు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడి మహిళలు ధైర్యంగా తమ లక్ష్యాలను సాధించడానికి సహాయపడతాయని పేర్కొన్నారు. ప్రతి మహిళ తన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని విద్య, కళలు, వృత్తి రంగాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, మహిళల సాధికారతతోనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని గురువు కల్పన అన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ పెద్దపీట

**మంత్రి వర్గంలోనూ ఇద్దరు మహిళ మంత్రులు**

**– ఇలా మరే ప్రభుత్వం చోటు కల్పించలేదు**

**– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**-- జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే



మహిళా పక్షపాతి ప్రభుత్వం అని ప్రభుత్వ అన్ని పథకాలకు మహిళా పేరు మీదనే అమలు జరుగుతుంటాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మహిళా దినోత్సం అని చాలా సామాన్యంగా అనే ఈ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉంది అని అన్నారు. వాస్తవానికి ఇది 'అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం'. కాలక్రమంలో ఇది మహిళా దినోత్సవంగా పిలువబడుతుంది అని అన్నారు.అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం యాదృచ్ఛికంగా జరగడం లేదు. దీని వెనుక ఎన్నో ఏళ్ల నాటి చరిత్ర ఉంది. ఎన్నో కార్మిక పోరాటాలు, ఆందోళనలు, నిరసనలు, నినాదాలు, ఎంతోమంది మహిళల త్యాగాలు ఇందులో ఉన్నాయనీ గుర్తు చేశారు. మహిళల కోసం మహిళలే గొంతు ఎత్తి, రోడ్డు మీదకు వచ్చి ఒక్కటిగా పోరాడిన సమిష్టి పోరాటతత్త్వం ఇందులో ఉంది అని అన్నారు. మహిళా కార్మికోద్యమానికి 1908లో బీజాలు పడ్డాయని, తక్కువ పని గంటలు, సరైన వేతనం, ఓటు వేసే హక్కు కోసం న్యూయార్క్ సిటీలో 15 వేల మంది మహిళలు మొదటిసారిగా ప్రదర్శన చేశారని అన్నారు.ఈ మహిళల డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించడం జరిగింది అని తెలిపారు. ఈ మహిళా దినోత్సవాన్ని జర్మన్ మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త, కమ్యూనిస్ట్ కార్యకర్త క్లారా జెట్కిన్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని ఆలోచన చేశారు. కోపెన్‌హెగెన్ నగరంలో 1910లో జరిగిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్' సమావేశంలో ఆమె ఈ ప్రతిపాదన చేశారు. 17 దేశాల నుంచి ఈ సదస్సుకు హాజరైన 100 మంది మహిళలు క్లారా జెట్కిన్ ప్రతిపాదనను ఏకగ్రీవంగా అంగీకరించారనీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని తొలిసారిగా 1911లో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాల్లో నిర్వహించారు. 1975వ సంవత్సరంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించింది. అలాగే ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం (థీమ్)తో ఈ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ ఏడాది మహిళా దినోత్సవ ప్రధాన థీమ్ (ఇవ్వడం ద్వారా పొందాలి). దీని అర్థం మహిళల విద్య, శిక్షణ, ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు మద్దతు ఇస్తే మొత్తం సమాజానికి ఫలితం చేకూరుతుందని చెప్పడం అని అన్నారు. ఈ థీమ్ ద్వారా ప్రధానంగా ఈ లక్ష్యాలు మహిళలకు విద్య, వృత్తి, నాయకత్వంలో సమాన అవకాశాలు కల్పించడం, జ్ఞానం, వనరులు మరియు అనుభవాలను పంచుకుని ఒకరికొకరు సహాయం చేసుకోవడం అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రి వర్గ సభ్యుల సహకారంతో ప్రభుత్వ పథకాలను ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుతో మంజూరి,మహిళలను మహారాణులను చేయాలని ప్రజాపాలన గావిస్తున్న ప్రభుత్వం మహిళలను లక్షాధికారులను చేసే ఉద్దేశంతో డ్వాక్రా గ్రూప్ లకు వడ్డీ లేని రుణాలు, బస్సుల కొనుగోలు చేయించి వాటిని ఆర్ టి సి అద్దెకితీసుకోవటం తద్వారా మహిళా ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నామని అదే విధంగా మహిళలకు ఆర్ టి సి బస్ లలో ఉచిత ప్రయాణం, గాస్ సబ్సిడీ అనేక మహిళాభివృద్ధి పథకాలు చేపడుతున్నామని అన్నారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి,మహిళామణులకు సన్మానం చేసినారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కార్పొరేటర్లు రపేదా బేగం, మిక్కిలినేని మంజుల నరేంద్ర, తోట ఉమారాణి,రుద్రగాని శ్రీదేవి,బిక్కసాని స్వరూప,భార్గవి, దివ్య,చంద్రిక, సుగుణ,గోవిందమ్మ,రమాదేవి, జ్యోతి, మంగ, పుష్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## 14 సంవత్సరాలు నిండిన ప్రతి అమ్మాయి టీకా తీసుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ అంజమ్మ**




సదాశివపేట మార్చి 8 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాధినిరోధక టీకాల కార్యక్ర మాన్ని సదాశివపేట పురపాలక సంఘం చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమము మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి. వార్డు కౌన్సిలర్ పాత దొడ్డిఅనిత విష్ణువర్ధన్ రెడ్డి . ఆరో వార్డు కౌన్సిలర్ విజయ్ .కౌన్సిలర్ సజ్జిభాయ్ పాల్గొన్నాను . విశిష్ట అధికారిగా జిల్లా వైద్యాధికారి డా. వసంతరావు మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల గర్భసంచి ముఖ ద్వారా కాన్సర్" రాకుండా నివారిస్తుందని గర్భసంచికి పుర్తిస్తాయి రక్షణ కల్పిస్తుందని డా. వసంత రావు తెలిపినారు.సదాశివపేట ఆసుపత్రి సుపరిండెంట్



డా. విజయ శంకర్ మాట్లాడులు 14 సం. నిండిన ప్రతి ఆమ్మాయి హెచ్ పి వి తప్పకుండా తీసు కోవాలని 14 నుండి 15 సంఖ లోపు వయస్సు కన్న ప్రతి ఒక ఆమ్మాయి'కి టీకా ఇప్పించె బాధ్యత వారి తల్లిదండ్రులు తల్లి చదువుతున్న పాఠగాల ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి ఉంటుందన్నారు, ఆశా వర్కర్లు వాళ్లు పని చేసే ప్రతి గ్రామాలలో పట్టణాలలో ఉండే 14 15 ఏళ్ల సంబంధించిన ప్రతి అమ్మాయికి వ్యాక్సిన్ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలోఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





నారాయణఖేడ్ మార్చి 8 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఆసుపత్రి సిబ్బందిలోని మహిళలకు ప్రత్యేకంగా సన్మానాలు ప్రదానం చేసి, వారి అమరత్వ సేవలకు గౌరవం తెలియజేశారు. మహిళల సాధికారత, సేవా దృక్పథాన్ని ప్రశంసిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, 11. వ వార్డు కౌన్సిలర్ శిలపల్లి రుక్మిణి గోపాల్ రెడ్డి, 5.వ వార్డు కౌన్సిలర్ కర్ర మహేష్ కుమార్ చౌహాన్,12.వవార్డు కౌన్సిలర్ షారుక్ ఖాన్, సుబుర్,సద్దాం,మున్సిపల్ కౌన్సిలర్లు, ఖేడ్ నియోజకవర్గ అధ్యక్షుడు: తాహెర్ అలీ, ముంతాజ్ సెట్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ శ్రీమతి ఉమ హారతి**




నారాయణఖేడ్ మార్చి 8 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో ఆదివారం హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ శ్రీమతి ఉమ హారతి ప్రారంభించారు గర్భాశయ క్యాన్సర్ నివారణలో భాగంగా ఈ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టబడింది. స్వయాన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బాలికలకు వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హెచ్ పి వి వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్‌ను 90% వరకు నివారించగలదని, మహిళల ఆరోగ్య రక్షణకు ఇది అత్యంత కీలకమని అన్నారు 14 ఏళ్లు పైబడిన బాలికలు మరియు యువతులు ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఈ ఉచిత వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు,సిబ్బంది మరియు మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మోడీ బిజెపి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ ఏది ఎక్కడ..

**వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి అంజయ్య.**

**ముదవిశ్వాస పాలనలో మహిళలకు భద్రత లేదు.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 8:యాచారం మండల కేంద్రంలో కొరిమిద్ద గ్రామ పంచాయతీలోనిది వ్యవసాయ కార్మిక సంఘం ఐద్వా ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది ఈ సందర్బంగా సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి వార్డు మెంబర్ మద్ది సురేష్ అధ్యక్ష తన జరిగిన కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ స్త్రీ అర్ధరాత్రి ఒంటరిగా తిరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వస్తుంది అని చెప్పుకుంటున్నాము కానీ పట్టపగలే ఒంటరిగా వున్నా ఈ రోజుల్లో మహిళలకు చిన్న పిల్లలకు రక్షణ లేదు కేంద్రంలో నరేంద్ర మోదీ బిజెపి 3వ సారి అధికారంలో కి వచ్చాక స్వాతంత్ర్యం వచ్చి 76 తరాలు గడుస్తున్నప్పటికీ మహిళలపై అన్యం పుణ్యం ఎరుగని పసి పాపల మీద దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు విపరీతంగా పెరిగి పోయాయి ఈ మధ్యలో నగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో దైవ దర్శనానికి పోతే 2నెలల పసి పాపను చంపిన ఇప్పటికి



దోషులను పట్టుకొక పోవడం సిగ్గుచేటు ఇలాంటి ఘటనలు అరికట్టకుండా బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలం ఐయ్యింది వమహిళలను మూఢ నమ్మకాలకు గురిచేసి కట్టు బానిసలుగా తయారు చేస్తున్నారు. శ్రమ దోపిడి చేస్తూ వారిని హార్థికంగా రాజకీయంగా ఎదగకుండా చేస్తున్నారు మహిళాలకు శ్రమకు దగ్గ ఫలితం ఇవ్వక పోవడం ఉపాధి అవకాశాల మీద దెబ్బకొట్టి వారిని పనికి దూరం చేస్తున్న పరిస్థితి వుంది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో 90% మహిళలు పని చేస్తు కరువులో జీవనం గడుపు తున్నారు ఇట్లాంటి చట్టాన్ని నిర్వీర్యం చేసి జి రామ్ జి 2025 చట్టంగా మార్చి పూర్తిగా చట్టాన్ని రద్దు చేసే పని బిజెపి చేస్తుంది చట్టాన్ని రక్షించుకోవాలి.ఇప్పటికే నిత్యావసర సరుకులతో సత మత మౌతున్న పెద మధ్యతరగతి ప్రజలపైన మోయలేని భారలు మోపి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గ్యాస్ రేటు 6౦ రూపాయలు కమర్షియల్ 115 రూపాయలు పెంచి మహిళలకు కానుకగా ఇచ్చి మరింత భారం మోపినారు వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలనీ ఈ సందర్బంగా ప్రభుత్వాన్ని ఏచ్చరించారు ఈ కార్యక్రమం లో అంజయ్య గోవర్ధన్ నందు మల్లేష్ సావిత్రి మహేందర్ జగన్ జె రాములు చెన్నయ్య రాజు చంద్రమౌళి బుగ్గరాములు హంసమ్మ బాలమ్మ అండాలు దేవకమ్మా సుకునమ్మ సుశీల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీలను ప్రారంభించిన అడిషనల్ డీసీపీ రామనుజం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం వర్తక సంఘం భవనంలో సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో 31వ జాతీయస్థాయి కరాటే పోటీలను స్వర్గీయ వద్దిరాజు నారాయణ జ్ఞాపకార్థకంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డీసీపీ రామనుజం, త్రీటౌన్ సీఐ జె మోహన్ బాబు పాల్గొని పోటీలను ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే శారీరక దృఢత్వం , ఆత్మరక్షణ, మానసిక క్రమశిక్షణను పెంపొందించే ఒక అద్భుతమైన మార్షల్ ఆర్ట్ . ఇది ఏకాగ్రతను పెంచి , ఒత్తిడిని తగ్గించి , ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు . ముఖ్యంగా ఇది శరీర సమన్వయాన్ని మెరుగుపరుస్తుంది మరియు




కష్ట సమయాల్లో స్వీయ రక్షణకు చాలా ఉపయోగపడుతుందన్నారు .ఈ పోటీలు ఆన్లైన్ ఆఫ్ లైన్ ద్వారా సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు . ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వద్దిరాజు నారాయణ జ్ఞాపకార్థంగా బహుమతులు అందించినట్లు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ జల్లెల శ్రీనివాస్ రావు ( బ్లాక్ బెల్ట్ ఎనిమిదో డాన్ ) తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట ఉమారాణి , డోన్ వన్ సరస్వతి , ఆర్గనైజర్ జెవి రమణ ఇంకా అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు . అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా శాలవలతో సత్కరించారు

## ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం


**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పి జగన్.**

**గ్యాస్ బండపై 115 రూ పెంచడంపై భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ప్రశ్నిస్తోంది.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 8:ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోనిది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలకు నిరసనగా ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది.ఈసందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి జగన్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ గృహ వినియోగ వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.60లు, కమర్షియల్ సిలిండర్ ధరను రూ.115లు పెంచడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుంటే, ఇప్పుడు గ్యాస్ ధర పెంచడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అదనపు భారమవుతుందన్నారు. దేశ సంపదను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తూ, పేదప్రజలపై అదనపు భారాలు విధించే కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలు ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. తక్షణమే పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిత్యావసర వస్తువుల ధరల అదుపుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు చెరుకూరి నర్సింహా, శాఖ కార్యదర్శులు మాద్గుల కర్ణాకర్ రెడ్డి, పంది యాదయ్య, సీనియర్ నాయకులు గూడెం అశోక్, ఎ.పాండు, సీహెచ్.బాల్ రాజ్, పూల యాదగిరి, జి.దానయ్య, డి.శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ (ప్రపంచ ) మహిళా దినోత్సవం నిర్వహించిన జె యస్ యస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం లోని 12వ డివిజన్ రాధకృష్ణ నగర్ పార్క్ , గోపాలపురం టైలరింగ్ సెంటర్స్ లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ శ్రవణ్ కుమార్, ఖమ్మం జిల్లా జె యస్ యస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ కేక్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖమ్మం లోని జన్ శిక్షన్ సంస్థాన్టైనింగ్ సబ్ సెంటర్స్ లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి యొక్క ప్రాముఖ్యతపై మార్గదర్శకత్వం పై అవగాహన కల్పించారు. ఆనంతరం వివిధ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి.డైరెక్టర్ వై రాధాకృష్ణ, కార్పొరేటర్ చిరుమామిళ్ల నాగేశ్వరావు పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్ర,విద్య, స్వావలంబన గురించి తెలిపారు. సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో




ప్రాముఖ్యమైనది అని, నైపుణ్య శిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు స్వతంత్రంగా మారాలని, వారి నైపుణ్యాలను ఉపయోగించుకోవడం ద్వారా ముందుకు సాగాలని వారు ప్రోత్సహించారు.ఈ సందర్బంగా బోడ శ్రవణ్ కుమార్ 40 మంది మహిళలకు సొంత ఖర్చు తో చీరెలు పంచారు ,సర్టిఫికెట్స్,మెమోంట్స్ అందించారు. జె యస్ యస్ అందిస్తున్న శిక్షణ ప్రజలకు ఎంతో ఉపయోగం ఉందన్నారు.డైరెక్టర్ మాట్లాడుతూ రజియా టైలరింగ్ టీచర్ గా పనిచేసి ప్రస్తుతం ఒక రెడీ మెడ్ డ్రెస్ తయారీ, అమ్మకం చేస్తున్నారు. వారు వారి ఆర్గనైజషన్లో షాపులో అనేకమంది మహిళలకు జీవనోపాధి కల్పిస్తున్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు జితేంద్ర, విజయ్ కుమార్, ఆసిఫ్, రిసోర్స్ పర్సన్స్ చక్కగా ప్రణాళిక వేసి నిర్వహించారు. ప్రోత్సాహానికి చిహ్నంగా పాల్గొన్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరావు, బోడ శ్రవణ్ కుమార్, మహేష్ ఆర్ ఎం పి డాక్టర్, రాంబాబు, పాషా జె యస్ యస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ, జితేంద్ర, విజయ్ కుమార్ రిసోర్స్ పర్సన్స్ శాంతి, జాస్మిన్ రజియా అరుణ, అనిత, చాందిని, ఆసిఫ్, నిస్సర్, ఆషా, అరిఫా,పెద్ద సంఖ్యలో లబ్ధిదారుల మహిళలు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయస్థాయి సీఏ ఫలితాలలో

## తీర్థాల స్పందన ప్రభంజనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయస్థాయిలో ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా సంస్థ ఆదివారం ప్రకటించిన సి ఎ ఫౌండేషన్ వార్షిక పరీక్ష ఫలితాలలో ఖమ్మం నగరానికి చెందిన తీర్థాల స్పందన 400 మార్కుల గాను 304 మార్కులు సాధించి డిస్టెన్స్ లో అత్యుత్తమ ఫలితాలను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం తీర్థాల స్పందన సి ఎ ఇంటర్లో ప్రవేశం పొందారు. ఖమ్మం రెజోనెన్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి గుంటూరులోని మాస్టర్ మైండ్స్ సి ఏ కళాశాలలో సి ఎ ఫౌండేషన్ పూర్తిచేసి సి ఎ ఇంటర్ చదువుతున్నారు. ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన సీఎంఏ ఫలితాలలో 304 మార్కులు సాధించి డిస్టెన్షన్ లో ఉత్తీర్ణత పొందారు. సిఏ ఫౌండేషన్ లో , సీఎంఏలో డిస్టెన్స్ లో ఉత్తీర్ణత సాధించిన తీర్థాల స్పందనను నాయనమ్మ భారతీ లక్ష్మి, పేరెంట్స్ తీర్థాల శివాజీ, కవిత, బంధుమిత్రులు , మాస్టర్ మైండ్స్ కళాశాల మేనేజ్మెంట్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## పంజాల ఐలయ్యకు ఉగాది పురస్కారం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కు చెందిన ప్రముఖ కవి రచయిత విశ్రాంతి ఉపాధ్యాయుడు పంజాల ఐలయ్యకు ఉగాది పురస్కారం లభించింది. ఖమ్మం భక్తరాందాస్ కళా క్షేత్రంలో మహిళా దినోత్సవం సందర్భంగా రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వరమాధురిమ కల్చరల్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్ ముఖ్యఅతిథి శోభన్ బాబు విల్సన్ , వి.వి రెడ్డి గడదాస్ రవీందర్ తదితరులు చేతుల మీదుగా అవార్డుతో పాటు మెమొంటో సర్టిఫికెట్ దుశాలువా తో ఘనంగా సత్కరించారు. ఉగాది పురస్కారం అందుకున్న ఐలయ్యను పలువురు సాహిత్యవేతలు అభినందించారు.

## మగువలకు 'మాధురి'మ, మమతల అభయగరిమ

**– పాలేరు నుంచి మధిర వరకు మంత్రి పొంగులేటి సతీమణి ఆత్మీయ పర్యటన**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రతి ఆడబిడ్డ ఆత్మగౌరవంతో ఎదిగినప్పుడే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె పాలేరు, ఖమ్మం, మధిర నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేశారు.

**- ఆత్మీయ పలకరింపు**

నేలకొండపల్లి మండలం పైనంపల్లిలో ఐకేపీ మహిళలు, ఆశా వర్కర్లతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. అనంతరం ఖమ్మం టీఎన్జీఓస్ భవన్లో మహిళా ఉద్యోగుల సేవలను కొనియాడారు.

**- శుభకార్యాల్లో ఆశీస్సులు**

పర్యటనలో భాగంగా ఆమె పలు వివాహ వేడుకలకు హాజరై వధూవరులను దీవించారు. పైనంపల్లిలో మారగాని ఉపేందర్ గౌడ్ కుమారుడి వివాహం, ఏదులాపురంలో ఓరుగంటి పిచ్చిరెడ్డి కుమారుడి వివాహం, యర్ర ఉపేందర్ రెడ్డి కుమారుడి రిసెప్షన్, ఖమ్మంలో బండి శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. మోహన్ రెడ్డి గృహ ప్రవేశ వేడుకకు హాజరయ్యారు. అలాగే ఎర్రుపాలెం మండలం వెంకటాపురంలో బొగ్గుల నరేంద్ర రెడ్డి కుమారుడి అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని దీవించారు.

**- బాధిత కుటుంబాలకు భరోసా**

బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో గడ్డం శివనాగిరెడ్డి కుటుంబ సభ్యులను మాధురి రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. "ఏ కష్టం వచ్చినా మేమున్నామనే నమ్మకంతో ఉండండి.. మంత్రి పొంగులేటి మీకు ఎల్లవేళలా అండగా ఉంటారు" అని భరోసా ఇచ్చారు. పర్యటన పొడవునా మంత్రి సతీమణిని మహిళలు ఆత్మీయంగా ఆహ్వానించి అభినందనలు తెలిపారు.

## పోరాటాలతోనే హక్కుల సాధన

**– మహిళల పట్ల కొనసాగుతున్న వివక్ష – ఏపూరి లతాదేవి**

**ఘనంగా మహిళా దినోత్సవం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పోరాటాల ద్వారానే మహిళా హక్కుల సాధన సాధ్యమవుతుందని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి తెలిపారు. సుదీర్ఘ కాలం పోరాడి సాధించుకున్న హక్కులు మోడీ పాలనలో కోల్పోతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వన్డేన్ సిపిఐ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి అధ్యక్షతన జరిగిన సభలో –లతాదేవి మాట్లాడుతూ జనాభాలో సగ భాగం ఉన్న మహిళలకు ఆశించిన స్థాయిలో హక్కులు, అవకాశాలు దక్కడం లేదన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన చట్ట సభల్లో మాత్రం 33 శాతం రిజర్వేషన్లు మాత్రం కల్పించడం లేదు. అనేక దశాబ్దాల పాటు గీతాముఖర్జీ లాంటి వారు పోరాడిన ఫలితం దక్కలేదని ఆమె తెలిపారు. 21వ శతాబ్దంలోనూ మహిళల పట్ల వివక్ష కొనసాగుతుండటం అత్యంత



బాధాకరమన్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళలు ముందు వరుసలో ఉన్న లైంగిక వేధింపులు తప్పడం లేదని వైద్యులు, న్యాయవాదులు సైతం కామాంధులకు బలవుతున్నారని ఇటువంటి కామాంధులకు తక్షణ –శిక్షలు అమలు జరిగేలా చట్టాలను సవరించాలని డిమాండ్ చేశారు. సమాజంలో మహిళలకు సానుకూలంగా మార్పులు రావాలని లతాదేవి కోరారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. మహిళలు చైతన్యవంతులైనప్పుడే కుటుంబం తద్వారా సమాజం, దేశం పురోగమిస్తుందన్నారు. వివిధ రంగాల్లో రాణించిన మహిళలను ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవం సందర్బంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో –సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి సందేశాలు ఇవ్వగా మహిళా సమాఖ్య బాధ్యులు సిహెచ్ సీతామహలక్ష్మి, తాటి నిర్మల, కన్నెబోయిన విజయమ్మ, జమ్ముల లక్ష్మి, ఓరుగంటి ప్రమీల, సౌజన్య, సరోజనమ్మ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

### సీతారామచంద్ర స్వామి దేవాలయ భూములుగానే రికార్డులు చెప్తున్నాయని:రాజేంద్రనగర్ మండల మెజిస్ట్రేట్,తహసిల్దార్ రాములు.



రాజేంద్రనగర్,మార్చి07(నేటి శుభోదయ):సీతారామచంద్ర స్వామి దేవాలయ భూములుగానే రికార్డులు చెప్తున్నాయని రాజేంద్రనగర్ మండల మెజిస్ట్రేట్,తహసిల్దార్ రాములు తెలిపారు.అత్తాపూర్ రాంబాగ్ 354/1 /2/3/4 సర్వే నెంబర్లలో దాదాపు మూడు ఎకరాల వరకు సీతారామచంద్ర స్వామికి చెందిన ఆస్తులుగా దస్తావేజులు చూపిస్తున్నాయన్నారు.శనివారం తెల్లవారుజామున అత్తాపూర్ చిక్ చావనికి చెందిన సుఖ్ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో వందలాదిమంది కలిసి ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకొని కోట్లాది రూపాయల విలువ కలిగిన భూమిని రేకుల సహాయంతో ప్రహరీని నిర్మించి స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు.కబ్జా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న మేము దేవాదాయ శాఖ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చిన అధికార



యంత్రాంగం స్పందించకపోవడం కబ్జా ప్రయత్నాలను ఆపుకోలేకపోయారు.సీతారామచంద్రస్వామికి చెందిన భూములను కబ్జా చేసుకునే దుర్దేశంతోనే ఈ స్థలం మాది అంటూ ఒక సూచిక బోర్డును ఏర్పాటు చేశారు.ఫిబ్రవరి నెలలో సూచిక బోర్డు ఏర్పాటు చేస్తే మార్చి7 వరకు దేవాదాయ శాఖ అధికారులు మేము ఎంత చెప్పినా వినలేదు,పట్టించుకోలేదు అని ఆరోపించారు.

## గన్నోజు గోవిందమ్మ కు నారీ శక్తి పురస్కారం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కు చెందిన మహిళా జిల్లా నాయకురాలు గన్నోజు గోవిందమ్మ కు నారీ శక్తి అచీవ్మెంట్ పురస్కారం లభించింది. ఖమ్మం భక్తరాందాస్ కళా క్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వరమాధురిమ కల్చరల్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నారీ శక్తి పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు నగేష్ ముఖ్యఅతిథి శోభన్ బాబు ఆలూరి విల్సన్ , వి.వి రెడ్డి గడదాస్ రవీందర్ తోటకూర మంజు తదితరులు చేతుల మీదుగా అవార్డుతో పాటు మెమొంటో సర్టిఫికెట్ దుశాలువా తో ఘనంగా సత్కరించారు. నారీ శక్తి పురస్కారం అందుకున్న గోవిందమ్మను పలువురు మహిళలు అభినందించారు.

## పేదలపై భారం మోపిన మోడీ : దండి సురేష్

**– గ్యాస్ ధర పెంపుపై సిపిఐ నిరసన**



ఖమ్మం, నేటి శుభోదయ :: గ్యాస్ ధర పెంపుతో మోడీ పేదలపై భారం మోపుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ –ఆరోపించారు. మోడీది ఎప్పుడు కార్పోరేట్, సంపన్న వర్గాల పక్షమేనని మరోసారి తేలిపోయిందన్నారు. గ్యాస్ ధరల పెంపును –నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కొత్తగూడెం అల్లిపురం రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్యాస్బండతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి దండి సురేష్ మాట్లాడుతూ పెరిగిన ధరలతో సామాన్యులు –ఇబ్బందులు పడుతుంటే గ్యాస్ ధర పెంచి పేదలు బతకలేని స్థితికి మోడీ ప్రభుత్వం నెట్టివేస్తుందన్నారు. క్షేత్రస్థాయి మొదలు అంతర్జాతీయ విధానాల వరకు మోడీ నిర్ణయాలు ప్రజలకు వ్యతిరేకంగా ఉంటున్నాయని మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్కు సాగిల పడటం వల్ల ఇప్పుడు యుద్ధం జరుగుతున్నదని దేశ అలీన విధానానికి మోడీ తిలోదకాలు ఇచ్చారని సురేష్ తెలిపారు. యుద్ధం కారణంగానే గ్యాస్ ధరలు పెరిగాయన్నారు. భవిష్యత్తులో డీజిల్, పెట్రోల్, ఎరువులు, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతాయని ప్రజలు మరిన్ని ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సురేష్ పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్, సిహెచ్ సీతామహలక్ష్మి, మేకల శ్రీనివాస్, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, కన్నెబోయిన విజయమ్మ, నాయకులు రావుల హన్మంతరావు, మాదుగుల నాగేశ్వరరావు, సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి పరిశుభ్రత మొదటి అడుగు

**బిచెత్త వర్గీకరణపై ప్రజలకు మార్గదర్శనం.**



కేశంపేట, నేటి శుభోదయ :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగెశీ గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సేకరించే విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం వల్ల గ్రామంలో పరిశుభ్రత పెరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది ఎంతో ఉపయోగకరమని వివరించారు.గ్రామ సెక్రటరీ సందీప్ గ్రామస్తులకు చెత్త వర్గీకరణ విధానం, చెత్త సేకరణ సమయాల గురించి వివరించారు. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, నిర్దిష్ట ప్రదేశాల్లో ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సువర్ణ, అర్జునయ్య, నర్సింగ్ కుమార్, కుమ్మరి ఫాండు, కడారి మల్లేష్ యాదవ్, బెల్లి వెంకటేష్, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రతకు అందరూ సహకరించాలని నాయకులు గ్రామస్తులను కోరారు.

### ఇంటింటా తడి, పొడి చెత్త వేరు చేయాలని అధికారుల పిలుపు



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండల పరిధిలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇంటి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త వేరు సేకరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలకు పరిశుభ్రతపై చైతన్యం కల్పిస్తూ చెత్తను వేరు వేరు చేయడం ద్వారా గ్రామాల పరిశుభ్రతతో పాటు గ్రామపంచాయతీలకు ఆర్థిక వనరులు కూడా పెరుగుతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, యువత, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ స్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. తడి చెత్తను ఉపయోగించి కంపోస్టు ఎరువు తయారు చేసి రైతులకు అందించడం ద్వారా ఆదాయం పొందవచ్చని వివరించారు. అలాగే పొడి చెత్తలో ఉన్న ప్లాస్టిక్ సీసాలు, బాటిళ్లు, ఇతర వ్యర్థాలను కొనుగోలు చేసే వ్యాపారులను గుర్తించి వాటిని విక్రయించడం ద్వారా గ్రామపంచాయతీలకు అదనపు నిధులు సమకూర్చుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి మండలంలోని నిడదవెల్లి, లేమామిడి, బయ్యార్కాన్ పల్లి, మంగళగూడ గ్రామాలను సందర్శించి సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.

## నేడు పీహెచ్సీలో మెగా వైద్య శిబిరం

**బి99 రోజుల ప్రజా పాలనలో భాగంగా స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు**




కేశంపేట, నేటి శుభోదయ :99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మెడికల్ అధికారులు తెలిపారు. ఈ శిబిరం మార్చి 9వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుంది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.ఈ శిబిరంలో చిన్నపిల్లల వైద్యులు, కంటి వైద్యులు, ఎముకల వైద్యులు, స్త్రీ ప్రసూతి నిపుణులు, డెంటల్ వైద్యులు మరియు జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అవసరమైన వారికి ల్యాబ్ పరీక్షలు కూడా అందుబాటులో ఉండనున్నాయి. మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. గ్రామాల్లో టామ్టామ్ ద్వారా లేదా మైక్ ప్రకటనల ద్వారా ఈ సమాచారాన్ని తెలియజేసి ప్రజలను వైద్య శిబిరానికి తీసుకురావాలని గ్రామ నాయకులు, సిబ్బందిని కోరారు.ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్పెషలిస్ట్ డాక్టర్లతో ఆరోగ్య పరీక్షలు చేయించుకొని అవసరమైన చికిత్స పొందాలని కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ విజ్ఞప్తి చేశారు.

## రహదారులపై పొంగుతున్న డ్రైనేజ్ (మురుగునీరు)



నేటి శుభోదయ వికారాబాద్ 08మార్చి :వికారాబాద్ పట్టణంలో నీటి సరఫరా జరిగే ప్రతిసారి డ్రైనేజ్ నీరు రోడ్లపై పొంగి ప్రవహించడం స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యగా మారింది. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ భవన్ నుండి అస్సాం బేకరి వరకు ఉన్న రహదారిలో పరిస్థితి మరింత దారుణంగా ఉందని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు ఈ మార్గంలో ప్రయాణించే సమయంలో రహదారిపై చేరిన మురుగు నీరు చిమ్మి పాదచారులపై పడటంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ది రోజువారీగా జరిగే సమస్యగా మారడంతో ఆ ప్రాంతంలో నడవడానికే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మిషన్ భగీరథ ద్వారా పట్టణంలో రోజు విడిచి రోజు నీటి సరఫరా చేస్తున్న సమయంలో డ్రైనేజ్ లైన్లు ఒత్తిడిని తట్టుకోలేక మురుగు నీరు పైకి పొంగి రావడం జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. పాత డ్రైనేజ్ వ్యవస్థ సరైన విధంగా పనిచేయకపోవడం వల్ల మురుగు నీరు బయటకు వచ్చి రహదారులపైకి చేరుతోంది. దీని కారణంగా రహదారులు మురికి నీటితో నిండిపోతున్నాయి. ఈ సమస్య ఒక్క రహదారికే పరిమితం కాలేదు. వికారాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోందని ప్రజలు చెబుతున్నారు. కొన్నిచోట్ల డ్రైనేజ్ కాలువలు చిన్నవిగా ఉండటం, మరికొన్ని ప్రాంతాల్లో అవి సకాలంలో శుభ్రం చేయకపోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. వర్షం పడినప్పుడు పరిస్థితి ఇంకా క్లిష్టంగా మారి మురుగు నీరు ఇళ్ల ముందుకు చేరే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు. డ్రైనేజ్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం, కాలువలను విస్తరించడం, తరచూ శుభ్రపరచడం వంటి చర్యలు తీసుకుంటే సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ప్రజలు భావిస్తున్నారు. అలాగే ప్రజాప్రతినిధులు కూడా ఈ సమస్యపై దృష్టి సారించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరగా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ పట్టణ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్వయం ఉపాధి కోసం మహిళలకు కుట్టు మిషన్ లను అందజేసిన : లయన్స్ క్లబ్




నారాయణఖేడ్ మార్చి 8 నేటి శుభోదయ ప్రతినిధి:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖేడ్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదివారం మోడీ టీ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు ప్రోత్సాహకంగా కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ సంజీవరెడ్డి, ఖేడ్ శాసనసభ్యులు మరియు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు: సాయి సంగమేశ్వర్ పాల్గొని రెండు కుట్టు మిషన్లను నిరుపేద మహిళలకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడాలని, ఈ కుట్టు మిషన్లు వారికి ఉపాధి అవకాశాలను కల్పించి కుటుంబాలకు ఆదాయ వనరుగా మారాలని ఆకాంక్షించారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రాజ్ కుమార్, స్ట్రిక్ట్ చైర్మన్ చంద్రశేఖర్ ఆచార్య, మాజీ అధ్యక్షులు వెంకటరావు, రవి కుమార్, ముత్యాల మహేష్ కుమార్ (ఉపాధ్యాయుడు), ట్రెజరర్ అబ్రార్ అహ్మద్, పీఆర్వో యూసుఫ్, లయన్స్ సభ్యులు పండరినాథ్ రావు, పాండురంగారెడ్డి, రమేష్, బక్షి శ్రీనివాస్ రావు, విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మారూర్ గ్రామంలో డోలరోహణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పలువురు




వనపర్తి జిల్లా నేటి శుభోదయ:చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామానికి చెందిన గడ్డం సరస్వతిమద్దిలేటి దంపతుల ఆహ్వానం మేరకు నిర్వహించిన డోలరోహణ మహోత్సవ కార్యక్రమానికి గ్రామానికి చెందిన పలువురు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి మనవరాలు తొట్ల ఫంక్షన్ కార్యక్రమానికి హాజరైన పలువురు హాజరై దార మానస, శివప్రసాద్ దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ మోహన్ సార్, కే. లక్ష్మయ్య, లైన్మెన్ చెన్నయ్య ఎస్. శ్రీనివాసులు,మూలే రామకృష్ణ,గడ్డం వెంకటేశ్వర్లు, కండక్టర్ గడ్డం శ్రీనివాసులు, బాపనపల్లి సుగ్రీవుడు, గడ్డం లక్ష్మయ్య, కేతపాగ ఎల్లయ్య, దారా విష్ణు, టీచర్ బాలరాజు గడ్డం నరహరి, దాసరి వెంకటస్వామి, గంగరాజు, గడ్డం నరసింహ, ఈశ్వరయ్య, గడ్డం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వంగ వెంకట్ రెడ్డి దంపతులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి శుభాకాంక్షలు



శామీర్ పేట, మార్చి 8:శామీర్‌పేట్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు వంగ వెంకట్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి మల్లారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దంపతులు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు కలిసి జీవించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.

## ఐక్యంగా పోరడితేనే హక్కులను సాధిస్తాం.

**ప్రగతిశీల మహిళ సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా ఉపాధ్యక్షురాలు వి.సత్తేవ్వ.**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**




(నేటిశుభోదయ)మార్చి 08.:మహిళా బిల్లు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తున్నదని, తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నదని, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు వి. సత్తెవ్వ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు సిరికొండ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం (గూఔ) నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గూఔ డివిజన్ ప్రధానకార్యదర్శి ఆర్.పుష్పలత అధ్యక్షత వహించగా ప్రగతిశీల మహిళ సంఘం (గూఔ) జిల్లా ఉపాధ్యక్షురాలు వి.సత్తేవ్వ మాట్లాడుతు ఈనాడు సమాజంలో మహిళ అంటేనే చిన్న చూపు ఉన్నదని మహిళ అంటేనే తీవ్రమైన వివక్షత ఉంది అన్నారు. ప్రభుత్వాలు సైతం మహిళలను రెండవ స్థాయి పౌరురలుగా చూస్తూ అన్ని రంగాల్లో వివక్షతను కనబరుస్తున్నరన్నారు. కేంద్రం సనాతన ధర్మం పేరట మహిళలను మూఢవిశ్వాసాల చుట్టు తిప్పితు అందవిశ్వాలను పెంపోందిస్తున్నరన్నారు. ఆడపిల్లలను కనడమే ఆడవాళ్లకు శాపంగా మారింది అని బ్రుణహత్యలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలను ఇంట, బయట మహిళలపై దాడులు పెరిగయని అన్నరు. ప్రగతిశీల మహిళ సంఘం (పిఓడబ్ల్యు) ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురలు పి.రమ మాట్లాడుతు మహిళలంత ఐక్యంగా పోరడితేనే హక్కులను సాధిస్తాం అని ఉపాధి హామీని నీరు గార్చి మహిళల ఉపాధిని దెబ్బతీస్తున్న కేంద్రంకు వ్యతిరేకంగ పోరడలని పిలుపును ఇచ్చారు. మహిళ అందరు సంఘటితం అవుతేనే మనుగడ ఉంటుంది అని ఆమె అన్నారు. బలమైన మహిళా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉంది అన్నారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు డివిజన్, మండల నాయకులు జి.పద్మ, ఎ.సునీత, ఎస్.లతిక, ఎ.సావిత్రి, బి.విజయ, జె.అరుణ, జీ.ప్రవీన, ఎన్.లత, బి.మణిస, బి.సరిత, ఎన్.లత, టి.రాణి, పి.జయంతి తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ నవాబ్ కొలువులో అక్కన్న మాదన్నలకు పిఏగా భవాని ప్రసాద్ ఆయన కుమారుడు మరణిస్తే జ్ఞాపకార్థం ఇప్పించిన దేవాలయం.

**భవాని ప్రసాద్ కు దేవాలయంలో ఎలాంటి విగ్రహాలు పెట్టాలని ఆలోచిస్తే కలలో కనిపించి గద్వాల్ సంస్థానంలో ఉన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరిన శ్రీరామచంద్రమూర్తి.**

**ఏప్రిల్ నెలలో జరుగు సీతారాముల కళ్యాణనికి అక్కన్న మాదన్న చేయించిన నగలు అలంకరిస్తారా.**

**రాంబాగ్ సీతారామచంద్రస్వామి భూముల వివాదం..కబ్జా ఆరోపణలతో ఉద్రిక్తత.**


**దేవదాయశాఖ,సిక్ సమాజ్ వర్గాల మధ్య వివాదం**

**రాజేంద్రనగర్ పరిధిలోని అత్తాపూర్ సర్వే నెంబర్ 354/1కు రాంబాగ్ సీతారామచంద్రస్వామి దేవస్థానం భూములపై పెద్ద వివాదం చెలరేగింది**

**సుమారు 6700 గజాల దేవాదాయ శాఖకు చెందిన ఆలయ భూమిని సిక్ సమాజ్‌కు చెందిన వ్యక్తులు కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం.**




రాజేంద్రనగర్,మార్చి 08(నేటి శుభోదయ):ఎంతో మైమానితమైన రామచంద్రస్వామి భూములు కబ్జా చేయడం చాలా దుర్మార్గమని అత్తాపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దాదాపు 500 సంవత్సరాల క్రితం గోల్కొండ నవాబు కొలువులు అక్కన్న మాదన్నలకు పీఏగా పనిచేసిన భవానీ ప్రసాద్ కుమారుడు చనిపోవడంతో ఆయన జ్ఞాపకార్థం నిర్మించిన దేవాలయంలో ఏ విగ్రహం ఏర్పాటు చేయాలని ఆలోచనలో ఉంటే,ఆయన రాత్రి పడుకుని ఉంటే స్వప్నంలో రామచంద్రస్వామి వచ్చి ఈ దేవాలయంలో నా విగ్రహం ఏర్పాటు చేయాలని పురమాయించడం జరిగిందన్నారు.ఆ విగ్రహాలు మహబూబ్నగర్ జిల్లా గద్వాల్ సంస్థానంలో వద్ద బండగారం లో నా విగ్రహం ఉన్నది అని సెలవివ్వడం జరిగింది.అంతేకాకుండా నా విగ్రహాలు ఉన్నాయని



సంస్థానం రాజుకు తెలియదు మీరు అక్కడికి వెళ్లి సంస్థానం నవాబును అడుగుతే మీకు విగ్రహాలు తెలియజేస్తే విగ్రహాలు ఆయన అందజేయడం జరుగుతుందని కలలో రామచంద్రమూర్తి వివరించినట్టు చరిత్ర కలిగిన ఆలయ భూమి,అంతేకాకుండా అక్కన్న మాదన్న కాలంలో రామచంద్రమూఆర్తులకు స్వయంగా గోల్కొండ నవాబు ఇచ్చిన పైకంతో చేయించిన నగలు నేటికీ దేవాదాయ శాఖ,కోర్టు ఆధీనంలో ఉన్నవి.అలాంటి రాంబాగ్ రామాలయ భూములను తమ పూర్వీకులకు చెందినదని చెబుతూ సిక్ సమాజ్ వర్గాలు కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం చాలా దుర్మార్గం. అంతేకాకుండా రాంబాగ్ రామాలయానికి 150 ఎకరాలకు పై చిలుకు భూమి ఉన్నట్టు రికార్డులో ఉన్నాయి. ప్రస్తుతం సిక్ చావుని రాంబాబు రామాలయానికి చెందినదే, దాంతోపాటు పాండురంగ నగర్,హూడ కాలనీ,ఎమ్ఐజి,ఎల్ఐజి,జలాల్ బాబా నగర్,తేజస్వినగర్,మారుతి నగర్,హైదర్ గూడ స్టార్ హోటల్,రివేరా హోటల్ వెనకాల రాక్ చర్చ్,చింత చెట్ల వరకు చుట్టుపక్కల ఉన్నది.అంతేకాకుండా జూ పార్క్ లో సైతం రాంబాగ్ రామాలయం భూమి ఉన్నట్లు అధికారులకు తెలిసిన మిన్నకుండిపోవడంతో ఈ ఉదాంతనికి కారణమైందన్నారు. దానికి తోడు కొందరు హైదర్గూడలో ఉన్న ప్రధాన పార్టీల నాయకులు రాంబాగ్ రామాలయ భూములపై కన్నేసి వివేరా హోటల్ వెనకాల ఉన్న స్థలాలను అప్పనంగా కాల్ చేయడం జరిగింది.గతంలో రాజేంద్రనగర్ తాసిల్దార్ కార్యాలయంలో విఆర్వోగా పనిచేసిన వెంకటేష్ ఇవి రామాలయం భూములు కావు అని బుకాయించి కబ్జాదారులకు పూల పాన్పు వేసిన దాఖలాలు అధికారులకు తెలిసిన మిన్న కుండిపోవడం చాలా దారుణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా ఈ భూమిపై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ,వందలాది మంది సిక్ సమాజ్‌కు చెందిన సభ్యులు ఒక్కసారిగా స్థలంలోకి ప్రవేశించి చెట్లు నాటుతూ,పెంచింగ్ వేసి భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై స్పందించిన ఎండోమెంట్స్ అధికారి శ్రీకాంత్ వెంటనే అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఆలయ భూమిపై కబ్జా ప్రయత్నాలపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.భూమి వివాదం నేపథ్యంలో ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.దేవదాయ శాఖ భూములు కబ్జా చేస్తున్న అధికారులు మాత్రం దున్నపోతుల నిద్రపోతున్నారంటే స్థానికులు అధికారులపై అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో భూములకు తక్కువ ఖరీదు ఉన్నప్పుడే ఉన్నతాధికారులందరూ మూకుమ్మడిగా దోచుకొని తిని నేడు సిక్కులు మమ్ములను పట్టించుకోవడం లేదు,దౌర్జన్యంగా కంచ వేస్తున్నారని ఆరోపించడం మీ నిజాయితీకి నిదర్శనమని అత్తాపూర్ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు దొంగలు దొంగలు కలిసి రాంబాగ్ రామాలయ భూములన్ని ముకుమ్మడిగా దోచుకోని తిని నేడు సమాజం ముందు మా కేమీ తెలియదు అని సన్నాయి నొక్కులు నొక్కి ప్రజా ప్రతినిధులు ముందుకొచ్చి రామాలయ భూములను కాపాడేందుకు ప్రయత్నించాలని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.రాంబాగ్ రామాలయం వెనకాల జాతీయ ప్రధాన రహదారి వెంబడి పుట్టగొడుగుల వెలిసిన బహుళ అంతస్తులను హైడ్రాధికారులు తొలగించే దమ్ముందా అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి వెంబడి ఉన్న బహుళ అంతస్తుల భవనాలు తొలగిస్తే కానీ



రాంబాగ్ రామాలయం భూములు రక్షణ ఉంటుందని గ్రామస్తులు ఆరోపణ.అంతేకాకుండా ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యంతోనే రాంబాగ్ రామాలయ భూములు కబ్జాకు గురికావడానికి ప్రధాన కారణం వాళ్ళదేనని గ్రామస్తులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.దీంతోపాటు రామాలయానికి కూతవేటు దూరంలో ఉన్న రాజేంద్రనగర్ ఆర్డిఓ ఒక్కసారైనా రామాలయ భూముల పరిరక్షణ కోసం ఇక్కడ పనిచేసిన ఏ ఒక్క అధికారి స్పందించి ఉంటే ఇంత దారుణానికి కబ్జాదారులు ఒడిగట్టేవారు కాదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రామాలయ భూములు అన్యాక్రాంతం ఆయన వాటిని పరిరక్షించి దేవాలయంలో ఉన్న మహిమాలికమైన రాములోడికి న్యాయం చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. దీంతోపాటు అక్కన్న మాదన్న కాలంలో భవానీ ప్రసాద్ చేయించిన నగలు ఎక్కడ ఉన్నాయో వాటిని గుర్తించి ఏప్రిల్ నెలలో జరుగు సీతరాముల కళ్యాణానికి తీసుకువచ్చి అలంకరించే ప్రయత్నం చేయాలని ఎండోమెంట్ అధికారులను ప్రాధే పడడం జరుగుతుందన్నారు.

## ఉపాధి యోజన.. ఉచితంగా శిక్షణ..

**1, 13, 14 వార్డుల్లో మహిళలకు కుట్టు, బ్యూటీషియన్, మగ్గం కోర్సుల్లో ఉచిత శిక్షణ..**

**శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఎన్నికల్లో మహిళలకు అందేమోహన్ ఇచ్చిన హామీ నెరవేర్చుకున్న వైనం**

**రూ.1లక్ష, తదితర సామాగ్రి స్వయంగా అందజేత**

**మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**శిక్షకురాలిగా అలియాసుల్తానా**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 08: మహిళలు ఉపాధి దిశగా ముందడుగు వేసి తమ కాళ్ళ మీద తాము బతికేలా చేసేందుకు ఉచిత శిక్షణ కార్యక్రమాలను మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ఏర్పాటు చేశారు. ఫెమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు అలియా సుల్తానా ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. పట్టణంలోని 1, 13, 14 వార్డుల్లో ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ గత ఎన్నికల సందర్భంగా ఆయా వార్డులో మహిళలకు ఉచితంగా ఉపాధి శిక్షణ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలుపొంది వైస్ చైర్మన్ అయ్యాక మహిళలకు యువతులకు ఆయన ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశారు. దీనికోసం ఒక లక్ష నగదు తదితర సామాగ్రిని ఆయన శిక్షణ శిబిరానికి అందజేశారు. మొత్తం 90 రోజులు శిక్షణ శిబిరం కొనసాగుతుందని అందేమోహన్ ప్రకటించారు.ఇక ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కౌన్సిలర్ మురళీమోహన్ అప్పి, ముబారక్ అలీ ఖాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మహిళల భవిష్యత్తుకు మంచి పునాది..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మహిళల భవిష్యత్తుకు మంచి పునాది వేస్తాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు తమ కాళ్ళ మీద తను నిలబడే అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ అందెమోహన్ ను అభినందించారు. అదేవిధంగా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు అందించడంలో ముందుంటున్న నిర్వాహకురాలు అలియా సుల్తానాను కూడా ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

### మహిళల ఉపాధి బాధ్యత..

### మున్సిపల్ వైస్ చైర్మన్ అందెమోహన్

మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేస్తే ఆ కుటుంబం తప్పకుండా బాగుపడుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ అందెమోహన్ అన్నారు. ఆర్థికంగా శిక్షణలు తీసుకోవడానికి శక్తి లేని మహిళలకు అలాంటి అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.భవిష్యత్తులను ఇలాంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడతానని ఆయన వివరించారు.

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ అందెమోహన్ నేత్రుత్వంలో మహిళలకు పెద్ద ఎత్తున జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనసత్కారం చేశారు. ఫెమినా బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు ఆలియా సుల్తానా బేగం సమక్షంలో మహిళలను అందరిని ప్రత్యేకంగా వారు సన్మానించారు.

## ఇంట్లో ఉన్న వడదెబ్బ తో ముప్పు

**ఎండలు 38-46 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి**

**వడదెబ్బ తగిలిన వారు చల్లని పానీయాలు తాగకూడదు,**

**ఇంట్లో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు,**

**చారకొండ బాబు ఎన్,హెచ్,ఆర్,సి, ఎన్జీవో సోషల్ వర్కర్**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ:చిన్నంబావి మండలం

కేంద్రంలోని ఎన్,హెచ్,ఆర్,సి ఎన్జీవో సోషల్ వర్కర్ చారకొండ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండలు పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతలు ఇప్పటికే 46 డిగ్రీలకు చేరుకున్నాయి. ఎండల భయంతో ప్రజలు బయట అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. దీని కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితమయ్యారు. అయితే, ఇంట్లో ఉన్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండతో పాటు, వేడిగాలులు కూడా పెరిగాయి. దీని కారణంగా, గది ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇంటి లోపల ఉన్నవారు కూడా వడదెబ్బకు గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిపై వేడిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. అందుకే ఇంట్లో ఉన్నప్పుడు కూడా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఎండ కారణంగా గది ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. సాధారణంగా, గది ఉష్ణోగ్రతలు 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండాలి. కానీ ప్రస్తుతం, గది ఉష్ణోగ్రతలు 36 నుండి 46 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీని కారణంగా, గది వేడెక్కుతుంది మరియు ఆ ప్రభావం శరీరంపై కనిపిస్తుంది. శరీరాన్ని చల్లబరచడానికి, శరీరంలోని నీరు విడుదల అవుతుంది. దీనివల్ల డీహైడ్రేషన్ మరియు వడదెబ్బ వస్తుంది. బయటకు వెళ్ళినప్పుడు ఇండోర్ హీట్ స్ట్రోక్ ఎంత ప్రమాదకరమో వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇరుకైన గదులలో కిటికీలు మరియు తలుపులు మూసి ఉంచవద్దు. మీరు వాటిని మూసివేసి ఉంచితే ఉష్ణోగ్రత పెరుగుతుంది. కిటికీలు మరియు తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉండాలి. వేడి గాలి లోపలికి రాకుండా తడి కర్టెన్లు వేయాలి. గది ఉష్ణోగ్రత పెరిగితే, దానిని చల్లబరచడానికి ఫ్యాన్లు, ఏసీలు మరియు కూలర్లు ఆన్ చేయాలి. గది ఉష్ణోగ్రత 25 మరియు 30 డిగ్రీల మధ్య ఉండాలి. పిల్లలు, వృద్ధులు మరియు మహిళలు ముఖ్యంగా ఇండోర్ హీట్ స్ట్రోక్‌కు గురవుతారు. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. డీహైడ్రేషన్ ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తీసుకోకూడదని సూచించబడింది. తీవ్రమైన ఎండలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గది ఉష్ణోగ్రత 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండేలా చూసుకోండి. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. రోజుకు కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కాటన్ దుస్తులు ధరించాలి. కిటికీలు మరియు తలుపులు తెరిచి ఉంచాలి. నేరుగా వేడి గాలి లోపలికి రాకుండా కర్టెన్లు కట్టాలి. అవసరమైతే, చల్లని గాలి కోసం తడి కర్టెన్లు, థర్మోకోల్ మరియు షీట్లను కిటికీలకు కట్టాలి. వృద్ధులు ఎక్కువగా మజ్జిగ మరియు నిమ్మరసం తీసుకోవాలి. వడదెబ్బకు గురైన పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఎక్కువగా పండ్ల రసాలు తీసుకోవాలి. వడదెబ్బకు కూల్ డ్రింక్స్ అస్సలు తాగవద్దు. వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. మీరు వడదెబ్బకు గురైతే, మీ శరీరాన్ని తడి గుడ్డతో తుడవండి. మీ ఇంటిని చల్లగా ఉంచండి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత 99 డిగ్రీల ఫారెన్‌హీట్ దాటితే, చెమట రూపంలో నీరు పోతుంది. దీనివల్ల వ్యక్తి డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు, వడదెబ్బకు గురైన వ్యక్తి కోమాలోకి కూడా వెళ్ళవచ్చు. మీ ఇంటిని వీలైనంత చల్లగా ఉంచండి. ప్రతిరోజూ కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. డీహైడ్రేషన్‌తో బాధపడుతున్న వ్యక్తులు శీతల పానీయాలను తినకుండా ఉండాలి మరియు నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు మరియు గూూ వంటి ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఈ సందర్భంగా చారకొండ బాబు ప్రజలను కోరారు.

## స్వర్ణగిరిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఈఓ అమర్నాథ్.**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 8 (నేటి శుభోదయ) :తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల తిరుపతి దేవస్థానం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆలయ ఈవో అమర్నాథ్, సిపిఆర్ఓ సాయిబాబా, హెచ్ ఆర్ మూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వర్ణగిరి దేవస్థానంలో పనిచేస్తున్న మహిళ మనులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమితో పాటు సమస్త ప్రకృతిని స్త్రీ మూర్తిగా ఆరాధిస్తూ గౌరవిస్తారు. మన భారతీయులు మాతృ దేవోభవ అని దైవంగా పూజిస్తాం. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే వారు రాణించని రంగం అంటూ ఉండదంటే అతిశయక్తి కాదు. తల్లిగా గృహిణిగా ఆమె అందించే సేవలు అమూల్యమైనవి వెల కట్టలేనివని , స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టి జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు. మహిళ అంటే కేవలం ప్రేమ సహనం త్యాగమే కాదు. అన్ని రంగాలలో నాణ్యత సామర్థ్యమే తోపాటు స్వశక్తితో సాధికారత సమానత్వం సాధిస్తూ అన్ని రంగాలలో తమ ఉనికిని చాటుతూ సమాజ ప్రగతిలో భాగస్వాములవుతున్నారని తెలిపారు..

## మాధ్వార్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





నారాయణఖేడ్ మార్చి 8 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మండల పరిధిలోని మాధ్వార్ గ్రామం లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మరియు పాలకమండలి ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు మహిళలను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేకరి స్వరూప సంజీవులు మాట్లాడుతూ... మహిళలు విద్య, ఉద్యోగం, సామాజిక సేవ వంటి అన్ని రంగాలలో ముందుండి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాధ్వార్ పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మహిళా దినోత్సవం.



ఏన్కూర్,( నేటి శుభోదయ)::ఏన్కూరు మండలంలోని రేపల్లె వాడ, తిమ్మారావుపేట, రాయ మాదారం తో పాటు పలు గ్రామాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, రేపల్లెవాడ సర్పంచ్ అజ్మీర్ సురేష్ నాయక్ మాట్లాడుతూ... మహిళలు అని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత నిస్తుందని, మహిళలకు గొప్పతనం గురించి మాట్లాడుకునే రోజు. మహిళా దినోత్సవము ఒక్క రోజుతో మహిళ ల విలువ కొలవలేమని, నింగి నేల ఉన్నంతవరకు మహిళలకు విలువ ఎప్పుడూ ఉంట నే ఉంటుందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, వివిధ గ్రామాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు .



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## సమాజ గతిని మార్చే శక్తి మహిళలకే ఉంది:ఎస్.వెంకటేష్.




రాజేంద్రనగర్,మార్చి 8(నేటి శుభోదయ):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లోని భవన రిషి కాలనీలోని మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవన్‌లో నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కొంపల్లి జగదీష్ ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటేదాన్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,గుమ్మడి కుమార్ హాజరయ్యారు.ఈ వేడుకలకు మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆడపడుచులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.మహిళలు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ..సమాజ గతిని మార్చే శక్తి మహిళలకే ఉందని కొనియాడారు.నేటి కాలంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ అద్భుతాలు సృష్టిస్తున్నారని,వారి ప్రగతి మనందరికీ గర్వకారణమని అన్నారు.మహిళల భద్రత,సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి కుమార్ మాట్లాడుతూ..“కుటుంబ బాధ్యతలను మోస్తూనే,సమాజ నిర్మాణంలో మహిళలు పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిది.నేటి కాలంలో మహిళలు అడుగు పెట్టని రంగం అంటూ ఏదీ లేదు.ప్రతి ఇంటా ఒక శక్తిగా వెలుగొందుతున్న మహిళలను గౌరవించడం మనందరి బాధ్యత,“అని పేర్కొన్నారు.కార్యక్రమం చివరలో,వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన సోదరీమణులందరికీ వెంకటేష్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నవయువ యూత్ క్లబ్ నిర్వాహకులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంతో పాటు వచ్చిన మహిళా సోదరీమణులకు శాల్వాలు షీల్డ్ తో పాటు వారిని ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు.అధ్యక్షులు ఏర్వ కుమార్,కొంపల్లి జగదీష్,శ్రీనివాస్,రమేష్ రెడ్డి,హేమలత,స్వప్న,సరిత మహేష్ వినిరి డివిజన్ అధ్యక్షులు ప్రత్యేకంగా అభినందించారుఈ కార్యక్రమంలో ఏర్వ సత్యనారాయణ,కాశిగారి యాదగిరి,రాము యాదవ్,రాపోలు సత్యనారాయణ,బాల్ రాజ్ యాదవ్,భాస్కర్,మల్లేష్,జగన్,స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




## మహిళామణులకు ఆదర్శం మాలతినాయుడు



ఖమ్మం, నేటి శుభోదయ ::: గృహిణిగా, ఉద్యోగిగా, గాయనిగా, ఈవెంట్స్ ఆర్గనైజర్ గా బహుముఖ ప్రజ్ఞను కనబరుస్తోన్న గాయని మహిళలకు ఆదర్శమని వక్తలు కొనియాడారు.ఆదివారం పాల్వంచలో బాలు స్వరాలు సంస్థ ఆధ్వర్యంలో అరుణావతి పర్యవేక్షణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది.అతిథులుగా పాల్గొన్న డా.కిరణ్ కుమార్,కార్పొరేటర్లు చెరుకు భాగ్యవతి,వి.భవిత,షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో గానంలో రికార్డులను సాధించడానికి మాలతినాయుడు చేసిన కృషి అనితర సాధ్యమని,ఆమె శక్తి సామర్థ్యాలు మహిళలకు నేటి యువతులకు మార్గదర్శకమని అన్నారు. ఈ సందర్భంగా ఆమెను అతిథులు, గాయకులు ఖాశీం,లక్ష్మీనారాయణ,శకుంతల తదితరులు ఘనంగా సత్కరించారు.

# మహిళలకు సమాన హక్కులు, సమాన న్యాయం పనిచేసే చోట ప్రతిచోట ఉండాలి



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీజీవో భవన్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈజెఏసి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు . ఈ కార్యక్రమానికి పి సుధారాణి టిజిఓ మహిళా కార్యదర్శి అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి ప్రకటించిన హక్కులు, న్యాయం, కార్యాచరణ, అందరు మహిళలు మరియు బాలికల కోసం అనే థీమ్‌తో పాటు, అంతర్జాతీయంగా “గివ్ టూ గైన్ ” అనే ప్రచారంతో మహిళా సాధికారతకు కొత్త అర్థాన్ని ఇవ్వాలన్నారు. ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ కేవలం వేడుకలు జరుపుకోవడమే కాకుండా, మహిళలకు సమాన వేతనం, విద్య మరియు రక్షణ కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని, మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు.

### కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల మాట్లాడుతూ

నేటి మహిళా దినోత్సవం కేవలం ఒక రోజు కార్యక్రమం కాకుండా, ప్రతి మహిళా తన హక్కుల కోసం, న్యాయం కోసం నిరంతరం పోరాడే స్ఫూర్తినిచ్చే రోజు మహిళా దినోత్సవం అభిప్రాయపడ్డారు. జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కార్యాలయాలలో కూడా మహిళలకు సమానా హక్కులు కల్పించాలని జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో సగభాగాన్ని కలిగి ఉన్నారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం మహిళా అధికారులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం మహిళా దినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తరువాత శ్రీ సత్య సాయి మహిళ వృద్ధాశ్రయంలో మహిళలకు పండ్ల పంపిణీ నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏలూరి శ్రీనివాసరావు తో నిర్వహించటం జరిగింది. భోజనం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో అధిక సంఖ్యలో మహిళా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో మహిళ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్ విజయ కుమారి, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ నవీన జ్యోతి, మహిళ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి అనిత, డాక్టర్ డి సుజాత, లెక్చరర్ సంఘం అధ్యక్షురాలు ప్రమీల, చంద్రకళ, రాధా, లలిత, అగ్రికల్చర్ ఆఫీసర్స్ అరుణకుమారి, అరుణ జ్యోతి , తార, ట్రెజరీ గెజిటెడ్ అధికారులు మంజుల, శారద, లావణ్య, రమ, నిర్మల, సాజిద, కవిత, వీ.రమా, లలిత, విజయలక్ష్మి, షహీన్, నాగమణి, శిరీష, నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ ,డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. పుల్లయ్య మున్సిపల్ సంఘ అధ్యక్షులు సుధాకర్, భాస్కర్ మోదుగు వెంకటేశ్వర్లు, మల్లయ్య, కృష్ణార్జునరావ్ తదితరులు పాల్గొన్నారు.






# ఆదర్శ గ్రామానికి మార్గదర్శి కూసం రాజమౌళి ఇకలేరు

**–గంగదేవిపల్లికి ఆయన చేసిన సేవలు గ్రామానికి గర్వకారణం**



వరంగల్ ప్రతినిధి : మార్చి 08,నేటి శుభోదయ.:వరంగల్ జిల్లా గీసుకొండ మండలం లోని గంగదేవిపల్లి, స్వయం పాలన, అక్షరాస్యత, పరిశుభ్రత, మరియు సమగ్ర అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. ప్రజల భాగస్వామ్యంతో కూడిన కమిటీల ద్వారా విద్యుత్, నీరు, మరియు రుణ విముక్తి సాధించి, ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందింది. దీనికి కారణం గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి ఆయన భారతదేశ్యానికి ఈ యొక్క గ్రామం గుర్తింపు వచ్చిందని చెప్పక సందేహం లేదు.భారతదేశంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా గంగదేవిపల్లి గ్రామాన్ని తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు, గ్రామాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి ఆదివారం గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూయడం తీవ్ర విషాదం. గంగదేవిపల్లిలో అమలుకున్నాయి.ఒక సాధారణ గ్రామాన్ని దేశం మొత్తం చూసేలా చేసిన దూరదృష్టి నాయకుడు ఆయన. ఆయన నాయకత్వంలో గంగదేవిపల్లి గ్రామం దేశానికి ఆదర్శ గ్రామంగా నిలిచిందని గ్రామస్తులు పేర్కొన్నారు. భారతావనికే ఆదర్శ గ్రామంగా వరంగల్ జిల్లాలోని గంగదేవిపల్లి నిలుస్తోంది. ఇప్పటికే జాతీయ నిర్మల్ అవార్డుతో సహా, కేరళ ప్రభుత్వం ఇచ్చే జాతీయ అవార్డు, రాజీవ్ గాంధీ అత్యుత్తమ గ్రామ పంచాయతీ అవార్డులను ఈ గ్రామం కైవసం చేసుకుంది. ఇలా ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న గంగదేవిపల్లిలో ఉన్న ప్రత్యేకతలు ఏమిటనే విషయాన్ని పరిశీలిస్తే.. అందరికీ ఆశ్చర్యం కలుగక మానదు.గ్రామాభివృద్ధి ఎలా ఉండాలో దేశానికి చూపించిన గొప్ప వ్యక్తి ఆయన.

### మోడీ ప్రస్తావన ప్రత్యేక హైలైట్

దేశ ప్రధాని కూడా ప్రశంసించిన గ్రామనేతఢగంగదేవిపల్లి గ్రామం సాధించిన అభివృద్ధిని చూసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా ప్రశంసించారు. “మన్ కి బాత్” కార్యక్రమంలో గంగదేవిపల్లి గ్రామాన్ని ప్రస్తావిస్తూ గ్రామాభివృద్ధి నమూనాను దేశానికి ఆదర్శంగా పేర్కొన్నారు.అంతేకాదు ఢిల్లీలో జరిగిన సంసద్ ఆదర్శ గ్రామ యోజన ప్రారంభ కార్యక్రమానికి గంగదేవిపల్లి ప్రతినిధులతో పాటు రాజమౌళిని ప్రత్యేకంగా ఆహ్వానించడం ఆయన సేవలకు దక్కిన గొప్ప గౌరవమని గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు

### భావోద్వేగ ముగింపు

ప్రపంచం నలుమూలల నుంచి అధికారులు, ప్రతినిధులు గంగదేవిపల్లి గ్రామాన్ని అధ్యయనం చేయడానికి రావడం ఆయన విజన్‌కు నిదర్శనం.ఒక చిన్న గ్రామాన్ని దేశానికి ప్రపంచానికి పరిచయం చేసిన మహానుభావుడు కూసం రాజమౌళి, గ్రామస్తుల సహకారంతోనే గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నట్లు చెప్పారు. వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి గ్రామస్తులు వాడుకునేలా చేశామని గ్రామస్తులు తెలిపారు. పూర్తిగా మద్యపానాన్ని నిషేధించామని చెప్పారు..ఈ రోజు ఆయన లేరన్న వార్త గంగదేవిపల్లి గ్రామానికి మాత్రమే కాదుఢ గ్రామాభివృద్ధి కోసం కృషి చేసే ప్రతి ఒక్కరికీ తీరని లోటు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు నేటి శుభోదయ తెలుగు దినపత్రిక వరంగల్ జిల్లా తరుపున మా ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నాము.

## ప్రశాంత్ నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..




మియాపూర్ నేటి శుభోదయ .. :అంతర్జాతీయ మహిళా దినోత్సవం2026 సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు , ప్రసాద్స్ ఫౌండేషన్ స్థాపకుడు చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , దోనేపూడి రమాదేవి, ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ ప్రోగ్రామ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ హాజరయ్యారు, ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ లొ ప్రతీ రోజు ప్రతి సందు, ప్రతి రోడ్ ఉదయం నుంచి సాయంకాలం వరకు, ఎండ ఆనక, వాన ఆనక మన ప్రాంతాన్ని శుభ్ర పరుస్తున్న జి హెచ్ ఏమ్ సి పారిశుధ్య మహిళా కార్మికులు అందరిని,సుమారు 40 మందికి బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఉప్పలపాటి శ్రీకాంత్ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దోనేపూడి రమాదేవి మాట్లాడుతూ పారిశుధ్య మహిళా కార్మికులు ఎండ అనక వాన అనక మనకోసం మన పరిసరాల పరిశుభ్రత కోసం వాళ్ళు పడే శ్రమను గుర్తించడం వారిని గౌరవించడం మా ప్రసాద్స్ ఫౌండేషన్ పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఈ సందర్భం గా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మెన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ పారిశుధ్య మహిళా సిబ్బంది సమాజానికి సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందిస్తూ, వారు పడే శ్రమ మనకి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ ప్రతినిధులు మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు అలాగే శ్రీమతి దోనేపూడి మంజుల ,శ్రీమతి వల్లభనేని రాజ రాజేశ్వరి, టీమ్ సభ్యులు ఏమ్ ఆర్ కె చౌదరి ,ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, చక్రపాణి, కిలారి ప్రసాద్, వరుణ్, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం మహిళా సాధికారత, ఐక్యత మరియు సమాజంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో విజయవంతంగా ముగిసింది. అలాగే రానున్న రోజుల్లో మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం కోసం మా శక్తి కొలది పని చేస్తామని తెలిపారు



## రామప్రభు ఆధ్వర్యంలో ఆర్‌బీఆర్ కాంప్లెక్స్‌లో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ..:అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ ఆర్‌బీఆర్ కాంప్లెక్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కాలనీ మహిళలు ,పిల్లల కోసం పలు వినోదాత్మక ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ బాటిల్ ఫిల్లింగ్, మ్యూజికల్ చైర్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించగా మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.5000 విలువైన గిఫ్ట్, ద్వితీయ బహుమతిగా రూ.3000 విలువైన గిఫ్ట్ పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సుమారు 500 కి పైగా కాలనీ సభ్యులు, మహిళలు, పిల్లలు మరియు ఏ. ఆర్.పి టీమ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ భోజన ఏర్పాట్లు కూడా చేశారు.అందరి సహకారంతో ఆర్‌బీఆర్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## రామప్రభు ఆధ్వర్యంలో ఆర్‌బీఆర్ కాంప్లెక్స్‌లో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ ఆర్‌బీఆర్ కాంప్లెక్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కాలనీ మహిళలు ,పిల్లల కోసం పలు వినోదాత్మక ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ బాటిల్ ఫిల్లింగ్, మ్యూజికల్ చైర్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించగా మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.5000 విలువైన గిఫ్ట్, ద్వితీయ బహుమతిగా రూ.3000 విలువైన గిఫ్ట్ పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సుమారు 500 కి పైగా కాలనీ సభ్యులు, మహిళలు, పిల్లలు మరియు ఏ. ఆర్.పి టీమ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ భోజన ఏర్పాట్లు కూడా చేశారు.అందరి సహకారంతో ఆర్‌బీఆర్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## ఘనంగా సరోజినమ్మ కు నివాళులు.



ఏన్కూరు ,( నేటి శుభోదయ):::ఏన్కూర్ మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామానికి చెందిన బీ ఆర్ఎస్ మండల నాయకుడు ప్రతాపనేని రవి పెద్దమ్మ సరోజినమ్మ దశ దిన కర్మ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రముఖులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు బాదావత్ బాలాజీ, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, కూరాకులవెంకటేశ్వర్లు, ఎస్కే ఖాసీం, బాదావత్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల మండలి ఆధ్వర్యంలో ఉమెన్స్ డే వేడుకలు

-అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించిన జాతీయ మానవ హక్కుల మండలి వ్యవస్థాపకులు -చెన్నుపాటి శ్రీకాంత్ -తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మరియు జనరల్ సెక్రెటరీ అమృతం వీర




నేటిశుభోదయ: తలకొండపల్లి :హైదరాబాద్ అమీర్పేట్ జాతీయ మానవ హక్కుల మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.జాతీయ మానవ హక్కుల మండల వ్యవస్థాపకులు చిన్నపాటి శ్రీకాంత్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్, జనరల్ సెక్రెటరీ అమృతం వీర అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను రాష్ట్ర,జిల్లాల,మహిళా సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆయిల్ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, ఈ సృష్టికి మూలం మహిళ, విద్య, రాజకీయ, అన్ని రంగాలలో మహిళలు ముందుకు రావాలని ఇప్పటికే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తో స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలు రాజకీయ పదవులు అనుభవిస్తున్నారని, మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనం, సామాజిక మార్పుకు దిక్సూచిగా నిలుస్తున్న మహిళా మణులు, మరొకసారి మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆయిల్ శ్రీశైలం గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫీ బాబా,నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు దన్నోజు సురేష్ చారి మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ గన్నోజు ప్రశాంత్ చారి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.




### చిత్రకారిణి శిల్ప కు నారిశక్తి అచీవ్మెంట్ అవార్డు 2026 బహుకరణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం అన్నవరం గ్రామానికి చెందిన చిత్రకారిణి శిల్ప కు రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ వారు స్వరమధురిమ కల్చరల్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలలో ఈ అవార్డును ఆదివారం ఖమ్మం నగరంలో గల భక్త రాందాస్ కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. చిత్రకారిణి సామాజిక అంశాలపై వేస్తున్న చిత్రాలను గాను ఈ అవార్డు అందజేశారు. తన ప్రతిభను గుర్తించి అవార్డు అందచేసిన సంస్థ వారికి శిల్ప కృతజ్ఞత తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు నగేష్,ప్రసన్న, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.




రాజేంద్ర నగర్,మార్చి8(నేటి శుభోదయ):అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజేంద్ర నగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మేగా రైతు మేళలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎంఎల్ఏ ప్రకాష్ గౌడ్ తదితరులతో కలిసి పాల్గొన్న శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి నిలువెత్తు నిదర్శనం..

సామాజిక మార్పుకు దిక్సూచిగా నిలుస్తున్న మహిళా మణులు..

-వెల్జాల్ గ్రామంలో పాలకవర్గం సభ్యులకు ఘనంగా సన్మానం



నేటిశుభోదయ: తలకొండపల్లి : తలకొండపల్లి మండలం గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ వానరాశి రాములమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. పాలకవర్గంలోని మహిళా సభ్యులను, ఆశ వర్కర్లను,అంగన్వాడి సభ్యులను పారిశుద్ధ్య కార్మికులను శాలువాలు కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎం పి పి సి ఎల్. శ్రీనివాస్ యాదవ్ హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే కేవలం శుభాకాంక్షలు చెప్పుకోవడం మాత్రమే కాదు.. ప్రతి మహిళ తన జీవిత ప్రయాణంలో ఎదుర్కొనే సవాళ్లను, సాధించే విజయాలను గౌరవించుకునే సందర్భం. మహిళలు తమ కలల కోసం సమాజంతోనూ, కొన్నిసార్లు కుటుంబంతోనూ పోరాడాల్సి వస్తుంది.విద్య, ఉద్యోగం లేదా నచ్చిన రంగంలో రాణించడానికి వారు చూపే పట్టుదల ఎందరికో ఆదర్శం.ఓటమి ఎదురైనా తిరిగి నిలబడటం ఆమె నైజం.ఒకే సమయంలో ఒక మహిళ అనేక పాత్రలను పోషిస్తుంది.మహిళలు రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోసిస్తేనే మహిళల అభ్యున్నతి సాధిస్తుందని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి మహిళలకు ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు ఉండడంతో గ్రామాల మండలాలలో మహిళలు ఉన్నత పదవులు స్వీకరిస్తున్నారు. మహిళలు ఒకే రోజులో వృత్తి నిపుణురాలిగా ఆఫీసు పనులను సమర్థవంతంగా నిర్వహిస్తుంది.కుటుంబానికి వెన్నెముకగా ఇంటి బాధ్యతలు,పిల్లల పెంపకం చూసుకుంటుంది.క్లిష్ట సమయాల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటుంది.ఒక పురుషుడికి విద్యను అందిస్తే..ఒక వ్యక్తికి మాత్రమే అందుతుంది కానీ.. ఒక మహిళకు విద్యను అందిస్తే.. ఆ కుటుంబం మొత్తానికి అందుతుంది. ఆడపిల్లగా పుట్టినప్పటి నుండి ప్రతి అడుగులోనూ ఎంతో నేర్చుకుంటూ, ఎదుగుతూ సమాజానికి దిశానిర్దేశం చేసే ప్రతి మహిళా ఒక స్ఫూర్తిప్రదాతే. ఆమె లేనిదే ఈ ప్రపంచం లేదు.ఈ క్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వెల్జాల్ గ్రామపంచాయతీలో మహిళా సభ్యులను గౌరవించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి,విజయ్ కుమార్,జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు ముజే బార్ రహిమాన్,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, విజయ్ యాదవ్,మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, యువ నాయకుడు వానరాసి వెంకటేష్,వార్డు సభ్యులు కవిత,ఆంజనేయులు,శేఖర్, శ్రీశైలం,ఎల్లమ్మ,సుభాన్, చెన్నకేశవులు,మస్క లక్ష్మమ్మ వెంకటయ్య,కారోబార్ చంద్రకళ,ఆశ వర్కర్ల,అంగన్వాడి సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు,నాయకులు శ్రీకాంత్, లింగం,రవి,సాయి,గణేష్,గ్రామ పెద్దలు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరులో సినీ హీరో ఎన్టీఆర్ క్రేజ్



బెంగళూరు, నేటి శుభోదయ ::: ఆస్పత్రి ప్రారంభోత్సవానికి వెళ్లిన సినీ హీరో ఎన్టీఆర్ను చూడటానికి దారిపొడవునా నిల్చొని 'సీఎం, సీఎం', టైగర్, టైగర్ అంటూ నినాదాలు చేసిన ఆయన అభిమానులు. బెంగళూరులో ఎన్టీఆర్ క్రేజ్, రోడ్ల వెంట బారులు తీరిన ఫ్యాన్స్, 5 కి.మీ. ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ బెంగళూరు పర్యటన అభిమానుల సందడితో హోరెత్తింది. మహాదేవపురలోని కిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన తారక్ను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఎయిర్పోర్ట్ నుంచి కార్యక్రమ స్థలం వరకు ఎక్కడ చూసినా అభిమానులే కనిపించగా "టైగర్" అంటూ నినాదాలతో స్వాగతం పలికారు. అభిమానుల తాకిడి కారణంగా కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు కూడా ఏర్పడ్డాయి. ఈ పర్యటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మాట నిలబెట్టుకున్న లక్ష్మీ కాంత్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 08మార్చి:వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 22వ వార్డు కౌన్సిలర్ లంకా లక్ష్మీకాంత్ రెడ్డి తన సొంత ఖర్చుతో వార్డులో రెండు బోర్లు వేయించారు. ఈ బోర్లు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి తరఫున ఆనంద్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బోర్లు ఏర్పాటు చేయడం వల్ల వార్డు ప్రజలకు తాగునీటి సమస్యకు కొంతవరకు ఉపశమనం లభించిందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరేష్, సలీమ్తో పాటు వార్డు సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని లక్ష్మీకాంత్ రెడ్డిని అభినందించారు.



## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా మెగా మహిళా రైతు మేళా..ఆరు వేల మంది మహిళా రైతుల హాజరు..

పాల్గొన్న మంత్రులు తుమ్మల,దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,సీతక్క

రైతాంగ సంక్షేమ కోసమే నిరంతరం పని చేస్తున్నామని మంత్రుల ప్రకటన..




రాజేంద్రనగర్,మార్చి08(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడా ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరగనున్న మెగా రైతు మేళా ప్రారంభమైంది.పీజేటీఏ యూ,కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్,రాష్ట్ర వ్యవసాయ శాఖలు సంయుక్తం ఈ మేళాను నిర్వహిస్తున్నాయి.అంతర్జాతీయ మహిళా దినోత్సవంని పురస్కరించుకొని,2026ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన నేపథ్యంలో ఈ మేళాని



ఏర్పాటు చేసారు.రాష్ట్రం నలుమూలనుంచి పెద్ద సంఖ్యలో రైతులు,మహిళా రైతులు,వ్యవసాయ రంగ నిపుణులు,వ్యవసాయ విద్యార్థులు ఈ మేళాకి హాజరు అయ్యారు.ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం వ్యవసాయం,రైతాంగ సంక్షేమమే ఊపిరిగా నిరంతరం పని చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ప్రపంచంలోనే తెలంగాణ రైతాని తలెత్తుకుని నిలబడేలా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.దేశంలో అనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తర్వాత తమ నేత రాహుల్ గాంధీ అలోచన అనుగుణం గా సుమారు 25 లక్షల మందికి సుమారు 21 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసామన్నారు.గత ప్రభుత్వం లో ఆగిపోయిన రాయితీ విత్తనాలు,వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాల్ని పునరుద్ధరించి ప్రారంభిస్తున్నామని తుమ్మల వివరించారు.500 కోట్ల రూపాయల తో పునరుద్ధరించిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో మహిళా రైతులకే పెద్ద పీటవేస్తున్నామన్నారు.భవిష్యత్తులో మహిళలకే డ్రోన్లు అందిస్తామని తెలిపారు.పంటమార్పిడి,సహజ వ్యవసాయ విధానాలని విరివిగా ప్రోత్సహిస్తున్నామన్నారు.ప్రతి జిల్లాలో ఆయిల్ పాం పరిశ్రమని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం రాగానే మూడు కొత్త వ్యవసాయ కళాశాలలు ఏర్పాటు చేసామని తెలిపారు.రైతు వేదికల ద్వారా రైతులకి అధునాతన టెక్నాలజీలపై అవగాహన కలిపిస్తున్నామని వివరించారు.రైతు లు తమ ఉత్పత్తులకి విలువ జోడింపుకి తోడ్పడే టెక్నాలజీలని,యాంత్రీకరణల్ని ప్రోత్సహిస్తున్నామని తుమ్మల నాగేశ్వరరావు వివరించారు.అధునాతన నైపుణ్యాలు,టెక్నాలజీలని ఉపయోగించుకొని ప్రజల అవసరాలకి సరిపడా ఆహారధాన్యాలని రైతులు పండించాలని రాష్ట్ర ఐ.టీ,పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.అలాగే భూసార పరిరక్షణ,పంటల వైవిధ్యీకరణల పై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టా లని సూచించారు.ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా మన పైన కూడా ప్రభావం పడుతున్న విషయాన్ని గమనించి ఆహారధాన్యాల విషయంలో స్వావలంబన సాధించాలన్నారు.కొత్త వంగడాలు, టెక్నాలజీలని అందుబాటులోకి తీసుకొని వచ్చి వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకి అసమాన సేవ చేస్తున్నదని శ్రీధర్ బాబు ప్రశంసించారు.మెగా రైతు మేళా నిర్వహిస్తున్నందుకు జయశంకర్ యూనివర్సిటీని రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క అభినందించారు.రైతులకు ఉపయోగపడే స్టాళ్లను ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియ చేసారు.ఐక్యరాజ్యసమితి ఈ సంవత్సరాన్ని మహిళా రైతు సంవత్సరంగా ప్రకటించిందన్నారు.అందరికీ అత్యంత అవసరమైనది ఆహారమని అది అందరికీ అందుబాటులో ఉండాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగాలన్నారు.ఆహార ఉత్పత్తిలో మహిళలది ప్రధాన పాత్ర అని,60 నుంచి 80 శాతం మంది మహిళలు వ్యవసాయంలో పనిచేస్తున్నారని సీతక్క అన్నారు.విత్తనాలు నాటిన నుంచి పంట కోసి ఇంటికి చేర్చే దాకా ఆడబిడ్డలు చెమటోడ్చుతారని వివరించారు.అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అయినా మహిళల శక్తికి తగ్గ గౌరవం దక్కడం లేదు సీతక్క అభిప్రాయ పడ్డారు.మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు,వ్యవసాయ అనుబంధ రంగాల్లో మహిళలకు భాగస్వామ్యం కల్పించేందుకు తమ ప్రభుత్వం ఎన్నో పనులు చేస్తోందని సీతక్క వివరించారు.రైతాంగ సంక్షేమానికి తెలంగాణా ప్రభుత్వం అసమాన కృషి చేస్తున్నదని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి డైరక్టర్ జనరల్ ఎం.ఎల్.జాట్ అన్నారు.కొత్త టెక్నాలజీలని రైతాంగాని కి అందుబాటులోకి తీసుకొని రావడంలో తెలంగాణా ఇతర రాష్ట్రాలకి మార్గదర్శకం గా ఉందన్నారు.స్వయాన రైతే వ్యవసాయ శాఖా మంత్రిగా ఉండటం ప్రశంసనీయమని జాట్ అన్నారు.పర్యావరణాన్ని,జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని జాట్ సూచించారు.ఆయిల్ పాం లో తెలంగాణా అద్భుత ప్రగతి సాధిస్తోందని ఇది మారుతున్న పంటల సరళికి మంచి రుజువన్నారు.పంటల వైవి ధ్యీకరణ,కొత్త టెక్నాలజీలని అమలు చేయడం,రైతాంగాన్ని మార్కెట్ లకి అనుసంధానం చేయడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జాట్ సూచించారు.రాష్ట్రం లో ఉన్న ఎనిమిది ఐకార్ సంస్థలు,రెండు ప్రాంతీయ కేంద్రాలు రాష్ట్ర ప్రభుత్వం,పీ జేటీఏయూలతో కలిసి పని చేయడానికి నిరంతరం సిద్ధంగా ఉన్నాయని జాట్ తెలిపారు.భారతదేశ వ్యవసాయ రంగంలో మహిళల వాటా సుమారు 58 శాతం అని పీజేటీఏయూ ఉప కులపతి అల్దాస్ జానయ్య అన్నారు.తమ విశ్వవిద్యాలయంలో బోధన సిబ్బందిలో 50 శాతం మహిళలున్నారని,వ్యవసాయ విద్యనభ్యసించే విద్యార్థులలో 70 శాతం అమ్మాయేలనని జానయ్య వివరించారు.మహిళల రైతాంగానికి సాధికారిత కల్పించేందుకు ఈ మెగా రైతు మేళాను నిర్వహిస్తున్నామన్నారు.రసాయన ఎరువులని మితిమీరి వాడటం వల్ల నేల ఆరోగ్యం చెడిపోవడంతో పాటు ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని జానయ్య అన్నారు.కోటి మంది మహిళలని కోటీశ్వరులని చేయాలన్న ప్రభుత్వ లక్ష్య సాధనలో మహిళా రైతుల పాత్ర కీలకం అన్నారు.ఈ దిశగా మహిళా రైతులకి శిక్షణ,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలని నిర్వహించనున్నామని జానయ్య తెలిపారు.ఈ సందర్భంగా 30 మంది మహిళా రైతులకి,ఆరుగురు వ్యవసాయ పాత్రికేయులకి మంత్రులు అవార్డులు అందచేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి,ఉద్యాన శాఖ సంచాలకులు శ్రీమతి యాస్మీన్ బాషా,శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి,రాజేంద్రనగర్ శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్,కోరమాండల్ ఎం.డి.శంకర సుబ్రహ్మణ్యం, ఐకార్ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

## గవర్నర్ నిలయంలో ఆత్మీయ వీడ్కోలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ గవర్నర్గా పని చేసిన జిష్ణు దేవ్ వర్మకి ఆదివారం సాయంత్రం గవర్నర్ నిలయంలో మంత్రి పొంగులేటి ఘనంగా వీడ్కోలు పలికారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి గవర్నర్కు పుష్పగుచ్ఛంతో అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సుమారు అరగంట పాటు సాగిన ఈ భేటీలో పలు అంశాలను నెమరువేసుకుంటూ గవర్నర్ కు హృదయపూర్వక వీడ్కోలు పలికారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచ చిత్ర పటములో చూడ ముచ్చటగా ఉన్నను మణికొండ మాత్రం పేరుకు పెద్ద ఊరు,ఊరు మాత్రం దిబ్బ:ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు ఆరోపణ.




రాజేంద్రనగర్,మార్చి 8(నేటి శుభోదయ):అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచ చిత్ర పటములో చూడ ముచ్చటగా ఉన్నను మణికొండ మాత్రం పేరుకు పెద్ద ఊరు,ఊరు మాత్రం దిబ్బ మాదిరి ఉన్నదని ది సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు ప్రస్తావిస్తూ గత ఐదు సంవత్సరములు మణికొండ కౌన్సిల్ లో కనీసం మహిళల కొరకు షి టాయిలెట్స్ కట్టాలని ఆలోచన కూడా అధికారులకు రాలేదని,ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయాలని చిత్త శుద్ధి లేని ప్రజా ప్రతినిధులు మొత్తం సమయం నిద్రావస్తలో గడిపారని ఆరోపించారు.మణికొండ పరిసర ప్రాంతాలలో ఐటీ కారిడార్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా ఉన్నదన్నది జగమెరిగిన సత్యం కాగా విద్యార్థినులు,ఉద్యోగినులు,గృహ సహాయకులు,వీధి వ్యాపారులు,రోజువారీ బాటసారులు,ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ఇక్కడ సంచరిస్తు లఘుశంఖ తీర్చుకోవడానికి ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని,ఇక్కడ ఉన్న ప్రధాన రహదారులైన షేక్ పేట పైప్ లైన్ రోడ్,ఓ యు కాలనీ మర్రిచెట్టు రోడ్,గోల్కొండ చింత చెట్టు అలకాపూర్ రోడ్డు,ప్రాచీన పుప్పాలగూడ రోడ్,మణికొండ జంక్షన్ పుర జనులు కదలాడే ప్రాంతాలల్లో మహిళల కొరకు ప్రజా మరుగుదొడ్లు కేవలం మర్రిచెట్టు జంక్షన్ వద్ద తప్ప వేరే ఎక్కడ మచ్చుకు ఒకటి కూడా లేదని ప్రజలు నిరసనలతో అధికారులపై దుయ్య బడుతున్నారు.స్వతంత్రం వచ్చి 78 సంవత్సరములు అయినను మహిళలకు గౌరవం,ఆరోగ్యం,భద్రత దృష్ట్యా ఆలోచించని అధికారులు రాబోయే కాలంలో ఇబ్బడి ముబ్బడిగా ప్రయశీత్య పడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని,దీంతో సమయం తొందరలోనే వస్తుందని హెచ్చరించడం జరిగినది.ప్రస్తుతం ఈ ప్రదేశమంతా హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయిన తరుణంలో, అధికారుల ఏలుబడిలో పరిపాలన కొనసాగుతున్న దృష్ట్యా,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ అధికారులు విషయమై మానవతా దృక్పథంలో ఆలోచించి సరి అయిన నిర్ణయం తీసుకొని ముందుకు సాగాలని కోరడం జరిగింది.ఒక వేళ స్థానిక ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వం ప్రజాప్రాయోగ కార్యక్రమానికి ముందుకురాని యెడల సదరు అధికారులు స్పందించి సమీప ఐటీ కంపెనీల ద్వారా కార్పొరేట్ సామాజిక బాధ్యత సహకారంతో,మహిళలకు గౌరవ ప్రదమైన,సురక్షితమైన పట్టణ వాతావరణం కల్పించే దిశగా అడుగు ముందుకు సాగుతూ కనీసం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మణికొండలోని ముఖ్య ప్రాంతాల్లో షి టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఉపేందర్నాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,సుమనళిని,బొడ్డు శ్రీధర్,దేవిప్రియ తదితరులు పాల్గొన్నారు.

### శాసనసభ ప్రాంగణంలో పునరుద్ధరించిన శాసన మండలి భవనం ప్రారంభం




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలోని పునరుద్ధరణ చేసిన శాసన మండలి భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఒక ప్రతీకగా నిలిచే ఈ భవనం ఆధునిక నిర్మాణ శైలిలో శాసన మండలి, కమిటీ సమావేశాలు నిర్వహించడానికి ప్రత్యేక హాళ్లు ఏర్పాటుతో పునరుద్ధరణ చేయడం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , సహచర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి బియ్యం పంపిణీ



వరంగల్ ప్రతినిధి : మార్చి 08,నేటి శు భోదయ.:హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన బుర్రి సాంబయ్య అనారోగ్యంతో మరణించగా, బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం టీఆర్ఎస్ పార్టీ పత్తిపాక గ్రామ ఉపసర్పంచ్ తుడుం రాజు,వార్డు మెంబర్లు పార్టీ నాయకులతో కలసి 50 కిలోల బియ్యం సమకూర్చగా స్థానిక బాధితులకు అందజేశారు. అనంతరం వారిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం సమకూర్చారు . మైనార్టీ కుటుంబానికి బియ్యం వితరణ అదేగ్రామంలో .మహమ్మద్ యాకూమియా ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబసభ్యులకు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తుడుం రాజు మరియు వార్డు నెంబర్లు కలసి కలసి మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నాలిక వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల సారయ్య, గజ్జి రాజు, అంకేశ్వరం సాయి లక్ష్మి మొగిళి, కోడిమాల మహేందర్, గజ్జి రమేష్, గడ్డమీది హారతి కర్ణాకర్, ఐరాబోయిన స్వప్న రాజు, కందకట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి రాజు, పోతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్,మార్చి 8(నేటి శుభోదయ):మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన గర్భాశయ క్యాన్సర్ నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్యాన్సర్ రహిత సమాజంకోసం మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ను నివారించేందుకు ఈ హెచ్పివి టీకా ఎంతో కీలకమని,దీనిని అర్హులైన బాలికలందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.9 నుండి 14 ఏళ్ల వయస్సు గల బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును సమర్థవంతంగా అడ్డుకోవచ్చని,తల్లిదండ్రులు ఎటువంటి అపోహలు లేకుండా తమ పిల్లలకు టీకాలు వేయించాలని కోరారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన ఈ వ్యాక్సిన్ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని,ఈ అవకాశాన్ని శంషాబాద్ మండలం,పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్,వైద్యులు,ఆరోగ్య సిబ్బంది,స్థానిక నాయకులు పాల్గొన్నారు.ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రిలోని సౌకర్యాలను పరిశీలించి,రోగులకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.



## యాదగిరిగుట్ట గిరి ప్రదక్షణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 8 (ప్రభ న్యూస్)శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కొండ చుట్టూ నిర్వహించిన గిరి ప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైకుంఠ ద్వారం వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరి ప్రదక్షిణ ప్రారంభించి కొండ చుట్టూ వేలాది మంది భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణ చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజలు, ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.



